
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



ఖమ్మం

5

బుధవారం 29 అక్టోబరు 2025

'మొంథా' ప్రభావం..

నేడు పత్తి మార్కెట్‌కు సెలవు



ఖమ్మం మార్కెట్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): 'మొంథా' తుఫాన్ ప్రభావంతో అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో గల పత్తి యార్డుకు బుధవారం సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ సెక్రెటరీ ప్రవీణ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మార్కెట్‌లో అపరాలు, మిర్చి కొనుగోళ్ల యథావిధిగా ఉంటాయన్నారు. పత్తి క్రయవిక్రయాలు తిరిగి ఈనెల 30న గురువారం నుంచి ఉంటాయన్నారు. వ్యవసాయ మార్కెట్‌కు సెలవు విషయాన్ని గ్రహించాలని ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి రైతులను కోరారు.

పౌష్టికాహారంపై

పర్యవేక్షణేదీ?



అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణను పట్టించుకోని అధికారులు

- మురిగిన గుడ్లు సరఫరా చేస్తున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న చిన్నారులు, గర్భిణులు, బాలింతలు

ఖమ్మం ఖానాపురం హవేలీ, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : అంగన్వాడీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్రాలను పర్యవేక్షించాల్సిన అధికారులు వాటివైపు కన్నెత్తి చూడకపోతుండటంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా కోడిగుడ్లు అయితే అతి చిన్నవిగా ఉన్నవి, మురిగిపోయినవి వస్తున్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో అధికారులు ఏమాత్రం శ్రద్ధ వహించకపోవడం వల్ల వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. నిత్యం కేంద్రాలను పర్యవేక్షించవలసిన ఐసీడీఎస్ అధికారులు వారికి అనుకూలంగా లేని వారి సెంటర్లను మాత్రమే తనిఖీలు చేసి అనుకూలంగా ఉన్న సెంటర్లకు తనిఖీలు చేయటంలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని ఏడు ప్రాజెక్టుల పరిధిలో 1,846 అంగన్‌వాడీ కేంద్రాల్లో 6నెలలలోపు చిన్నారులు 4687, ఏడు నెలల నుంచి 3 సంవత్సరంలోపు చిన్నారులు 34,114, మూడు నుంచి ఆరు సంవత్సరాలలోపు చిన్నారులు 31,231 మంది, గర్భిణులు 7,804, బాలింతలు 4,745 మంది అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిపొందుతున్నారు. కాగా కొద్ది నెలలుగా కొందరు పర్యవేక్షకులు వారికి అనుకూలంగా ఉన్న కొన్ని అంగన్‌వాడీ సెంటర్లను పర్యవేక్షించటమే మరచిపోయారనే వాదనలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అంతా ఆన్‌లైన్ కావడంతో పర్యవేక్షకులకు పని తక్కువగా ఉండటం, అంగన్‌వాడీ కార్యకర్తలకు పని ఒత్తిడి అధికంగా ఉండటంతోనే కొందరు పర్యవేక్షకులు కేంద్రాలను తనిఖీలు చేయడం లేదని తెలుస్తోంది. ఒక్కో అంగన్‌వాడీ కేంద్రాన్ని నెలలో రెండు నుంచి మూడు సార్లు తనిఖీలు చేయాల్సిన పర్యవేక్షకులు కొన్ని సెంటర్లను నెలల కొద్దీ తనిఖీలకు వెళ్లకుండా అంతా ఆన్‌లైన్లోనే పర్యవేక్షిస్తున్నట్టు సమాచారం.

మాయమవుతున్న సరుకులు..

ఖమ్మం నగరంలోని పలు సెక్టార్లలో కొన్ని నెలలుగా అంగన్‌వాడీ సెంటర్లను అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కొందరు అంగన్‌వాడీ టీచర్లు పౌష్టికాహార సరుకులను పట్టపగలే కాజేస్తున్నారని, తమ ఇళ్లకు తీసుకెళ్లుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు అంగన్‌వాడీ టీచర్లు సుమారు 20రోజులుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనం వండటమే మానేశారని, లబ్ధిదారులు ప్రశ్నిస్తే భోజనం వండి పెడుతున్నారని తెలుస్తోంది. అయితే కొన్నిచోట్ల కేవలం కొడిగుడ్లు మాత్రమే ఇస్తున్నారని, అవి కూడా చెడిపోయినవి ఉంటున్నాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఒక్క ఖమ్మం నగరంలోనే కాకుండా జిల్లాలోని అధిక అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పౌష్టికాహారం.. లబ్ధిదారులకు చేరకుండానే పక్కదారి పడుతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ చిన్న కార్యక్రమం చేయాలన్నా అంగన్‌వాడీ టీచర్లపై సంబంధింత అధికారుల ఒత్తిడి చేస్తూ.. డబ్బులు వసూలు చేసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత జిల్లా స్థాయి అధికారి కార్యక్రమానికి, పోషణ మాసం, ఇలా ప్రతీ కార్యక్రమానికి టీచర్ల వద్ద నుంచే అధికారులు వసూళ్ల చేస్తున్నారని, దీంతో టీచర్లు ఇబ్బందులు పడుతున్నారన్న చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే కొందరు టీచర్లు పౌష్టికాహార సరుకులను పక్కదారి పట్టిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.





వెలవెలబోతున్న రామాలయం క్యూ లైన్లు

ఖాళీగా క్యూలైన్లు

- రామాలయంపై తుఫాన్ ప్రభావం
- భక్తులు లేక బోసిపోయిన ఆలయం

భద్రాచలం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : భద్రాచలం సీతారామ చంద్రస్వా మి వారి ఆలయంపై మొంథా తుఫాన్ ప్రభావం పడింది. ఏపీతో పాటు తెలంగాణలో వర్షాలు కురుస్తుండడం.. పలు మార్గాల్లో బస్సులు, రైళ్ల రద్దవడంతో భక్తుల సంఖ్య తగ్గింది. మంగళవారం ఉదయం భక్తుల సంఖ్య తక్కువగానే ఉంది. ఫలితంగా ఆలయంలో క్యూలైన్లు బోసిపోయి దర్శనమిచ్చాయి. తుఫాన్ ప్రభావం జిల్లాపై తీవ్రంగా ఉందని, జిల్లాకు రెడ్ అలర్ట్ జారీ అయినందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని గోదావరి నదీ పరివాహక ప్రాంత ప్రజానీకం వాతావరణ శాఖ సూచించే సలహాలు, హెచ్చరికలను పాటించాలన్నారు. సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట ప్రజలకు సూచించారు.

● ఖమ్మంలో ఎంపీ

మధిరలో భట్టి



మధిరలో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న భట్టి, పక్కన యోగితారాణా, కలెక్టర్ అనుదీప్



ఖమ్మంలో దిశ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రఘురాంరెడ్డి, పక్కన అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

- ఒకేరోజు రెండు సమీక్షలతో అధికారుల సతమతం
- నియోజకవర్గంలో విద్యాశాఖపై డిప్యూటీ సీఎం సమీక్ష
- ఖమ్మంలో దిశ సమావేశం నిర్వహించిన రఘురాంరెడ్డి
- అధికారులంతా లేకపోవడంతో దిశ కమిటీ భేటీ వాయిదా

ఖమ్మం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఓ వైపు డిప్యూటీసీఎం మల్లు భట్టి విక్రమార్క.. మరో వైపు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి.. వేర్వేరుగా సమీక్షలు నిర్వహించారు. దీంతో జిల్లా అధికారులు సతమతమైనట్టు తెలుస్తోంది. ఇప్పటికే జిల్లాలో ఒకేరోజు ఒకే సమయానికి నేతల పర్యటనలు, సమీక్షలు ఉన్నప్పుడు జిల్లా అధికారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక ఒకేరోజు ముగ్గురు మంత్రులు పర్యటనలు ఉన్నప్పుడైతే వారి పరిస్థితి మరింత గందర గోళంగా మారుతోంది. జిల్లాలో గతంలో అనేకసార్లు ఇలాంటి పరిస్థితులు ఎదురవగా మంగళవారం మళ్లీ ఇదే పరిస్థితి ఎదుర్కో వాల్సి వచ్చింది. మధిరలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు నియోజకవర్గంలో విద్యాశాఖతో పాటు పలు శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఖమ్మం కలెక్టరేట్‌లో మధ్యాహ్నం2గంటలకు ఎంపీ రఘురాంరెడ్డి చైర్మన్‌గా జిల్లా అభివృ ద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ(దిశ) స మావేశం ఏర్పాటుచేశారు. అయితే అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి దిశ కమిటీ సమావేశా నికి హాజరుకాగా కలెక్టర్‌తోపాటు ఇతర అధికారులు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటనకు వెళ్లారు. కలెక్టరేట్‌లో దిశ కమిటీ సమావేశాన్ని ఎంపీ ప్రారంభించారు. పరిశ్రమలు, పౌరసరఫరాల శాఖపై గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యా, తదితర శాఖలపై సమీక్ష జరపాలనుకున్నప్పటికి అధికారు లంతా ఉపముఖ్యమంత్రి పర్యటనకు వెళ్లినట్లు తెలియ డం, కిందిస్థాయి అధికారులు సమావేశానికి రావడంతో దిశ కమిటీ సమావేశాన్ని వాయిదా వేసి ఎంపీ వెళ్లిపో యారు. దిశ కమిటీ సమావేశం ముఖ్యఅధికారులు లేకుం డా ఎలా జరుపుతామని ఎంపీ కొంత అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఒకేరోజు ఒకే సమయంలో సమీక్షలు ఉండడంతో అధికారులు, ప్రజాప్రతినిధులకు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నేతల పర్యటనలు సమీక్షలు, సమావేశాల విషయంలో కొంత ముందుజాగ్రత్తలు తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. ఎవరి సమావేశానికి వెళ్లకపోతే తమపై ఎలాంటి కోపం చూపుతారోనన్న భయం అధికారులు, ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. దిశ లాంటి కీలకమైన సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథ కాలపైన ఎంపీలు సమీక్ష చేయాల్సి ఉంటుంది. కేంద్రం నుంచి నియోజకవర్గానికి వచ్చే పథకాలు, నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమ న్వయం లాంటి సమీక్షలను ఎంపీలు చైర్మన్‌గా నిర్వహించాల్సి ఉంటుంది. వాస్తవానికి మూడు నెలలకో సారి జరగాల్సిన సమావేశాల నిర్వహణలో చాలా జాప్యం జరుగుతోంది. మంగళవారం అధికా రులు లేకపోవడంతో వాయిదాపడిన సమావేశాన్ని మళ్లీ ఎప్పుడు నిర్వహిస్తారో ఆ తేదీని త్వరలోనే ఖరారు చేయనున్నారు.

అన్ని జూనియర్ కళాశాలల్లో

లైబ్రరీల ఏర్పాటు




- మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం
- మధిర పాలిటెక్నిక్ కాలేజీలో రొబోటిక్, ఏఐ కోర్సులు
- బనిగండ్లపాడు జూనియర్ కాలేజీకి కొత్త భవనాలు
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- మధిరలో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష

వివరాలు : 6లో

ఏకాదశి అధ్యయనోత్సవాల

తేదీలు ఖరారు



- డిసెంబరు 20 నుంచి వేడుకలు.. 29న తెప్పోత్సవం
- 30న ఉత్తరద్వారంలో దర్శనం ఇవ్వనున్న రామయ్య
- ఆ పది రోజుల పాటు నిత్య కల్యాణాల నిలిపివేత

● వివరాలు 7లో

'చాంబర్' ఎన్నికల్లో

ఎవరికీ మద్దతు లేదు!

- స్పష్టం చేసిన మంత్రి తుమ్మల
- కొందరికి తన సపోర్ట్ ఉందంటూ జరుగుతున్న ప్రచారంపై ఆగ్రహం

7

'రొట్టమాకురేవు'

అవార్డులకు ఎంపిక

త్వరలో ప్రదానోత్సవం

సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాల నియంత్రణ

ఆన్‌లైన్ ఓపెన్‌హౌస్ ప్రారంభంలో సీపీ సునీల్‌దత్



ఓపెన్‌హౌస్ ప్రారంభంలో మాట్లాడుతున్న సీపీ సునీల్‌దత్

ఖమ్మంక్రైం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : ప్రజాసంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాలు నియంత్రణలో ఉన్నాయని ఖమ్మం పోలీసు కమిషనర్ సునీల్‌దత్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా సిటీ ఆర్మ్‌డ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో మంగళవారం ఏర్పాటుచేసిన ఆన్‌లైన్ ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పోలీసులు వినియోగించే ఫింగర్ ప్రింట్ యూనిట్, బాంబ్ డిస్పోజల్, పోలీసుజాగిలాలు శ్రమించే తీరు, పని విధానం, బ్రీత్ ఎనలైజర్స్ తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. చోరీలు, హత్యలు, మాదకద్రవ్యాలను నేరగాళ్లను గుర్తించే విధానం, , బాంబులు కనిపెట్టే విధానం గురించి చేసిన ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. డాగ్‌స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్థులు, బాంబులను గుర్తించడం, క్రమశిక్షణతో డాగ్ హ్యాండ్లర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆలోచింపజేశాయి. పోలీసుశాఖ వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్‌టీం, కమ్యూనికేషన్స్ తదితర అంశాల గురించి విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. కార్యక్రమంలో ఏఆర్ ఏడీసీపీ కుమారస్వామి ఏసీపీలు నరసయ్య, సుశీల్‌సింగ్, ఆర్ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, క్లూస్‌టీం ఇన్‌స్పెక్టర్ నరేష్, ఐటీ కోర్ టీం హేమానాథ్, పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నాయీ బ్రాహ్మణుల సంక్షేమ భవన్ నిర్మాణానికి కృషి చేస్తా

» ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం టౌన్, అక్టోబరు 28 (ఆంధ్ర జ్యోతి): చేతివృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న నాయీ బ్రాహ్మణులకు కొత్తగూడెంలో సంక్షేమ భవన్ నిర్మించేందుకు కృషి చేస్తానని కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబ శివరావు తెలిపారు. చేతి వృత్తులపై కార్పొరేట్ వ్యవస్థ ఉక్కు పాదం మోపుతుందని ఆరోపించారు. మంగళవారం స్థానిక శేషగిరి భవన్‌లో నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా మహాసభ లో ఆయన మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సంక్షేమ భవన్ నిర్మాణానికి రూ. 25 లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు. వృత్తిదారులకు ఎప్పుడు ఇబ్బంది అయినా సీపీఐ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె. సాబీర్‌పాషా, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తూముల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు తూముల సదానందం, ప్రధాన కార్యదర్శి రాచకొండ నాగేశ్వరరావు, తూముల శ్రీనివాస్, రవీందర్, మల్లెల దుర్గ య్య, కొలిపాక వెంకటేశ్వర్లు, ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, శంకర్, అజయ్ కుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదు

» ఎస్పీ రోహిత్‌రాజు



కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): కేసుల విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యహరించిన అధికారులపై క్రమ శిక్షణ చర్యలు తప్పవని భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు సూచించారు. మంగళవారం జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. నిషేదిత గంజాయిని రవాణా చేసే వారిపైనే కాదు, గంజాయి సేవించే వారిపై సైతం కేసులు నమోదు చేయాలని పేర్కొన్నారు. చైతన్యం డ్రగ్స్‌పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ రవాణాను అరికట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అదికారులపై క్రమ శిక్షణ చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్ , బ్లూకోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. చైతన్యం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్‌ను గుర్తించాలన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్య ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకొని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల భారీన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పని చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాచలం ఏఎస్పీ మల్లయ్య స్వామి, డీఎస్పీలు అబ్దుల్ రెహమాన్, సతీష్‌కుమార్, చంద్రభాను, రవీందర్‌రెడ్డి, జిల్లాలోని సీఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మొంథా తుఫాన్‌తో
నిలిచిన వ్యవసాయ పనులు


కల్లూరులో తుఫాన్‌తో వరి కోత యంత్రాలు పనిచేయకుండా నిలిచిన దృశ్యం

» నేలకొరిగిన వరి పంట » ఆందోళనలో రైతులు

కల్లూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) మొంథా తుఫాన్ ప్రభావంతో కల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో సోమ, మంగళ వారం నుంచి వ్యవసాయ పనులు నిలిచి పోయాయి. ప్రధానంగా వానకాలం సీజన్‌లో సాగర్ ఆ యకట్టు కింద సాగు చేసిన 40 వేల ఎకరాల వరి పైరు దిగుబడికి వచ్చింది. ఈ సమయంలో వరి రైతులు తమ పంట పోలాల్లో చేతికి వచ్చిన పైరును యంత్రాలతో కోయించేందుకు సిద్ధమయ్యారు. మొంథా తుఫాన్ కారణంగా రైతుల్లో ఆందోళన నెలకొన్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వరి సాగులో ముందంజలో ఉన్న కల్లూరు మండలంలో రైతులు తీవ్రమైన కలవర పాటుకు గురవుతున్నారు. వరి కోతలు కోసం పలు రాష్ట్రాల నుంచి ఇప్పటికే 100కు పైగా వరి కోత యంత్రాలు కల్లూరు పరిసర గ్రామాలకు చేరుకున్నాయి. ఇక కోతలు మొదలు పెట్టాలనుకున్న తరుణంలో తుఫాన్ గండం పొంచి ఉంది. ఇప్పటికే మండంలోని లింగాల, చెన్నూరు, వాచ్యానాయక్‌తండా, జీడీబీపల్లి, కల్లూరు, చంద్రుపట్ల, రఘునాధబంజర, ఎర్రబోయనపల్లి తదితర గ్రామాల్లో వరి కోత లు పూర్తిగా నిలిచిపోగా వాటి యంత్రాలు కూడా పనిచేయకుండా ఆపారు. ఇలా వరి పోలాల్లో వర్షపు నీరు చేరటంతో పక్వానికి వచ్చిన వరి పైరు ఇప్పటికే 20 శాతం నెల వాలిందని పలు గ్రామాలు రైతులు చెబుతున్నారు. దీంతో నెల తడిగా మారి బురదగా ఉండటంతో వరి కోత యంత్రాలు తిరగాలంటే ఇబ్బందికరంగా ఉంటుంది. వరి కోతలు యంత్రాలతో కోయించాలన్న వాటి అద్దె కూడా పెరిగి రైతులకు ఆర్థిక భారం పడనున్నది. ఏది ఏమైనా తుఫాన్ ప్రభావం తగ్గి పగటి పూట ఉష్ణోగ్రతలు పెరిగితేనే వరి రైతులకు ఉపశమనం కలుగుతుంది. గత మూడు రోజుల క్రితం వరి కోతల కోయించిన రైతులు తమ ధాన్యాన్ని కూడా అరబెట్టుకునే అవకాశం లేకుండా పోయింది. రహదారులపై అరబెట్టిన ధాన్యం తడవకుండా ఆరుగాలం రాశుల వద్ద రైతులు పడిగాపులు పడి పరదాలు కప్పి తడవకుండా కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నేలకొరిగిన వరి పంట


వైరాలో...

వైరా/కూసుమంచి: వైరా, కూసుమంచి మండలాల్లోని పలు గ్రామాల్లో ఈదురు గాలులకు వరి పంట నేలబారున పడిపోయింది. వారం రోజుల కితం ఈదురు గాలలకు కురిసిన వర్షాలకు మళ్ళీ రెండు రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్‌తో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు గాలులతో వందలాది ఎకరాల్లో వరి పంట చాప చుట్టేసింది. దీంతో రైతులు తీవ్ర ఇందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయ సీజన్లో పెసర, పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు. వేలాది ఎకరాల్లో పంట పొట్ట ధశలో ఉంది. వందలాది ఎకరాల్లో వరిపంట నేరబారున పడిపోయింది. నీటిలో పంట పడిపోవడంతో దిగుబడులు తగ్గి తీవ్రంగా నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యంత్రాలకు గంటకు సుమారు రూ.3వేలు చెల్లించాల్సి ఉండగా, వర్షంతో వరి నేలవాలుతుండటంతో రూ.6వేలు చెల్లించాల్సి వస్తుందేమోనని వాపోతున్నారు.


బోటిమీదితండా వద్ద నేలవాలిన వరిపైరును సరిచేస్తున్న రైతు వెంకన్న

కోల్ ఇండియా కబడ్డీ టోర్నమెంట్‌కు ఏర్పాట్లు


కబడ్డీ టోర్నమెంట్‌కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

కొత్తగూడెం టౌన్, అక్టోబరు 28 (ఆంధ్ర జ్యోతి): కోల్ ఇండి యా ఇంటర్ కంపెనీ కబడ్డీ పోటీల నిర్వహణ కోసం సింగరేణి కొత్తగూడెం ఏరియా ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌ను సింగరేణి అధికారులు మంగళ వారం పరిశీలించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసేందుకు అధికారులు శ్రమిస్తున్నారు. ఎస్ వోటు జీఎం జీవీ. కోటిరెడ్డి మాట్లాడుతూ కంపెనీ లెవల్‌లో జరుగుతున్న కబడ్డీ పోటీల నిర్వహణను పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోల్ ఇండియా లెవల్‌లో క్రీడాపోటీలు నిర్వహించేందుకు సింగరేణి సిద్ధంగా ఉందన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు అవసరమైన వసతి భోజన సదుపాయాలను సమకూర్చేందుకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఫ్లడ్‌లైట్ల ఏర్పాట్లతో పాటు ఇతర అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సివిల్ ఏజీఎం రామకృష్ణ, డీజీఎం జీవీ. మోహన్‌రావు, అధికారులు హరీష్, సునీల్, ఎంసీ. పాస్‌నెట్ తదితరులు పాల్గొన్నారు.

డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రెండేళ్ల డిప్లొమా కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో డిప్లొమా ఇన్ అనస్థీషియా టెక్నిషియన్, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ రెండేళ్ల వ్యవధి గల కోర్సులలో 30 చొప్పున సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అర్హులైన విద్యార్థులలో మొదటి ప్రాధాన్యత బైపీసీ విద్యార్థులకు ఉంటుందన్నారు. అభ్యర్థులు ముందుగా హెచ్‌టీటీపీఎస్ ://టీఎస్‌పీఎంబీ.తెలంగాణ.జీవోవీ.ఇన్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ధృవపత్రాలతో నవంబరు 27 లోపు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో సమర్పించాలన్నారు. పూర్తి వివరాల కోసం హెచ్‌టీటీపీఎస్://జీఎంసీ.ఖమ్మం.వోఆర్జీ వైబ్‌సైట్‌లో పరిశీలించాలని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

జర్మనీలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాల కోసం...
రేపు ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): జర్మనీ దేశంలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాల కోసం ఈనెల 30న ఖమ్మం టేకులపల్లి ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్ లోని మోడల్ కెరీర్ సెంటర్‌లో టామ్ కామ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి శ్రీరాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్ట్రీషియన్ ట్రేడ్‌లో ఐటీఐ పూర్తి చేసి, రెండేళ్ల అనుభవం ఉన్న 19 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈనెల 30న డ్రైవ్‌కు ధ్రువపత్రాలతో హాజరు కావాలని తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు నేరుగా ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్‌కు హాజరు కావాలని ఆయన కోరారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

» భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్


మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో జూనియర్ కళాశాలల అభివృద్ధి, కళాశాలల్లో చేరికలు, ఉత్తీర్ణత శాతం, అవసరమైన మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కళాశాలలో ప్రిన్సిపాల్‌లు, ఇంజనీరింగ్ అధికారులతో ఐడీవోసీ కార్యాలయం సమావేశం మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించగా, తరగతి గదులు, లీకేజీ నివారణ, విద్యుదీకరణ, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటిస్తూ పనులను పర్యవేక్షించాలన్నారు. అన్ని డిజిటల్ తరగతుల నిర్వహణకు అనుగుణంగా చేయాలని సూచించారు. కళాశాలల్లో అడ్మిషన్లు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అశ్వారావుపేట, చర్ల, పినపాక, దుమ్ముగూడెం కళాశాలల్లో చేరికలు తగ్గడానికి గల కారణాలను ప్రిన్సిపాల్‌లను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, ఈ విషయాన్ని గ్రామస్థాయిలో విద్యార్థులు, తల్లిదండ్రులకు తెలియజేసే బాధ్యత అందరి మీద ఉందన్నారు. మహిళా సమాఖ్య సభ్యులు, సీసీ కోఆర్డినేటర్లు, ఏటీఎంలు, మహిళా సంఘాల సభ్యులు ద్వారా "చదువుతోనే భవిష్యత్తు నిర్మాణం సాధ్యమవుతుంది" అనే సందేశాన్ని ప్రతి విద్యార్థికి చేరేలా చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కళాశాలల ప్రిన్సిపాల్‌లు విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు, పరీక్షా ఫలితాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి ప్రిన్సిపాల్ తమ కళాశాలను అన్ని విభాగాల్లో అభివృద్ధి దిశగా నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.. ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అన్ని జూనియర్ కళాశాలలో 15 రోజుల్లోగా యూడీసీ పోర్టల్, ఎఫ్.ఆర్.ఎస్. రిజిస్ట్రేషన్ ప్రక్రియలను పూర్తి చేయాలని, విద్యార్థుల ఆధార్ సవరణలు, నవీకరణల కోసం కళాశాలలో ఆధార్ క్యాంపులు నిర్వహించాలనీ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్‌లు, ఇంజనీరింగ్ శాఖ సిబ్బంది, విద్యాశాఖ కోఆర్డినేటర్ సతీష్ పాల్గొన్నారు.

కూసుమంచి ఎంఈవోపై వేటు

కూసుమంచి, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): కూసుమంచి ఎంఈవో రామాచారి వేటుకు గురయ్యారు. ఎంఈవో బాధ్యతల నుంచి తప్పిస్తూ డీఈవో శ్రీజ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల నర్సింహులగూడెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న వీరయ్య అనే ఉపాధ్యాయుడు బాలికల పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్నారని ఆరోపణలు రావడంతో అతడిని సస్పెండ్ చేశారు. కాగా ఈఘటనలో సదరు ఎంఈవో సరైన సమయంలో, సరైన విధంగా స్పందించలేదని భావించిన అధికారులు విచారించి బాధ్యతల నుంచి తప్పించారు. దీంతో కూసుమంచి హైస్కూల్ హెచ్‌ఎం రాయల వీరస్వామికి ఎంఈవోగా బాధ్యతలు అప్పగించగా, మంగళవారం స్వీకరించారు.

వైభవంగా రామయ్య నిత్యకల్యాణం


నిత్యకల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో మంగళవారం ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహావచనం, కంకణదారణ, జీలకర్రబెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

అన్ని జూనియర్ కళాశాలలకు లైబ్రరీలు

» మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యం
» మధిర పాలిటెక్నిక్ కాలేజీలో రొబోటిక్, ఏఐ కోర్సులు
» బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కాలేజీకి కొత్త భవనాలు
» ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
» మధిరలో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష


హాజరైన అధికారులు

మధిర, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల్లో లైబ్రరీలను ఏర్పాటు చేయబోతున్నట్లు, అందుకు గాను తన శాఖ నుంచి నిధులు నిధులు విడుదల చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో ఆయన విద్యాశాఖ రాష్ట్ర, జిల్లా అధికారులతో కలిసి నియోజకవర్గంలో విద్యాశాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మధిర నియోజకవర్గంలో పాఠశాలలు, కళాశాలలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, మౌలిక వసతుల పరిస్థితిని భట్టికి వివరించారు. సమగ్ర సమీక్ష అనంతరం భట్టి మాట్లాడుతూ మెరుగైన విద్యనందిచడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ పది గ్రామాలను ఒక క్లస్టర్‌గా ప్రతీ మండలానికి మూడు క్లస్టర్లు ఏర్పాటు చేసి క్లస్టర్‌కు ఒక తెలంగాణ మోడల్ స్కూల్‌ను అన్ని వసతులతో ఏర్పాటు చేస్తామన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా మధిర నియోజకవర్గంలో మూడు స్కూళ్లను ఏర్పాటు చేయనున్నామని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ప్రతీ నియోజకవర్గంలో ఒక అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నామని, ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో వీటిని వెంటనే ఏర్పాటు చేసేలా ఆదేశాలిస్తున్నామన్నారు. ఈ నాలెడ్జ్ సెంటర్లలో పోటీ పరీక్షల మెటీరియల్‌తో పాటు డిజిటల్ లైబ్రరీ, ఈ-నాలెడ్జ్ సెంటర్లు ఏర్పాటు చేయడమే కాకుండా దేశంలో నిష్ణాత్తులైన అధ్యాపకులతో ఆన్‌లైన్‌లో కోచింగ్ ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని విద్యాలయాలతో పాటు తొలుత మధిరలో సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేస్తామని, మధిర పాలిటెక్నిక్ కాలేజీలో కంప్యూటర్, రోబోటిక్, ఏఐఎంఎల్ కోర్సులను ప్రారంభిస్తామన్నారు. మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ ఏర్పాటుకు రూ.25లక్షలు, బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొత్త బిల్డింగ్, బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అదనపు తరగతి గదులు, పహరి నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి మధిర నియోజకవర్గం యంగ్ ఇండియ ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభమవుతాయన్నారు. విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణ మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు అంచనాలు రూపొందించామని, కేంద్ర ప్రభుత్వ, నాబార్డు నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. విద్యార్థుల ఫేస్ రికగ్నేషన్ అటెండెన్స్‌లో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండగా అందులో చింతకాని మండలం టాప్‌లో నిలిచిందన్నారు. కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అదికారి పోస్ట్ ఖాళీగా ఉందని వెంటనే దీనిని భర్తీ చేయాలని కోరారు, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక క్యాంపులు పెట్టి ప్రతీ విద్యార్థికి ఆధార్, కుల, జనన, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ డైరక్టర్ నికోలస్, ఇంటర్ మిడియట్ ఎడ్యుకేషన్ డైరక్టర్ ఆదిత్య భాస్కర్, ఈడబ్ల్యూఐఎస్ ఎండీ గణపతి రెడ్డి, ఎస్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తదితరుల్గున్నారు.

నిలిపి ఉంచిన కారు దగ్ధం

» షార్ట్‌సర్క్యూటే కారణం ? » దమ్మపేటలో ఘటన


దగ్ధమవుతున్న కారు

దమ్మపేట, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): నిలిపి ఉంచిన కారు ఒక్కసారిగా దగ్ధమైన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. దమ్మపేటకు చెందిన నల్లబోతుల నాగరాజు.. మండలంలోని గట్టుగూడెం పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. ఇతనికి కుమారుడు మహేష్ రోజులాగే మంగళ వారం కూడా మహేష్ కారుపై బయటకు వెళ్లి.. తిరిగి తన ఇంటి సమీపంలో నిలిపాడు. ఆ తర్వాత నిమిషాల వ్యవధిలోనే కారుకు దట్టమైన పొగలు వ్యాపించాయి. అసలు ఏం జరిగిందో అన్న విషయం తెలుసుకునే లోపే.. మహేష్ కళ్లెదుటే కారు పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా.. వారు వచ్చే లోపే కారు కాలిపోయింది. మంటలు ఎగిసి వాహన టైర్లు పేలడంతో.. చుట్టుపక్కల ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. కారు దగ్ధం కావడానికి షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నారు.కాగా.. మహేష్ తండ్రి నాగరాజు వ్యక్తిగత అవసరాల నిమిత్తం గత ఏడాది ఈ కారు (టాటా పంచ్) ను కొనుగోలు చేసినట్టు తెలిసింది.

ఓటరు జాబితాను పకడ్బందీగా అమలు చేయాలి

» ఐటీడీఏ పీవో రాహుల్


ఓటరు జాబితాను పరిశీలిస్తున్న పీవో రాహుల్

మణుగూరు. అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ మణుగూరులో మంగళవారం పర్యటించారు. మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల జాబితాను పరిశీలించారు. జాబితాలో ఉన్న తప్పు ఒప్పులను, అభ్యంతరాలను అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి సమగ్రంగా నివేధికను రెండు మూడు రోజుల్లో తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అద్దంకి నరేష్, ఎలక్షన్ డీటీ రాజేశ్వరరావు, పాల్గొన్నారు.

అశ్వాపురం: అశ్వాపురం తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ సందర్శించారు. ఈసందర్భంగా ఓటరు జాబితా సమగ్ర సవరణ వివరాలను పరిశీలించారు. ఓటరు జాబితాకు సంబంధించి పూర్తి వివరాలను అధికారులను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మణిధర్, డీటీ అనూష, జీపీవో లక్ష్మణ్, ఆర్ఐ లీలావతి, యూడీసీ కనకలక్ష్మి, పాల్గొన్నారు.

ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలి


నూతనంగా ఎంపికైన కమిటీతో తుడుం దెబ్బ జాతీయ నాయకులు

ఇల్లెందు టౌన్; అక్టోబరు 28 (ఆంధ్ర జ్యోతి) : ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించేంత వరకు ఉద్యమాలు చేపడతామని తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ దర్శాల లక్ష్మయ్య ప్రకటించారు. మంగళవారం తుడుందెబ్బ ఇల్లెందు మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించాలనే డిమాండ్ తో నవంబరు 3న ఏటూరు నాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెల్లడిండచారు. లంబాడాలను ఎస్టీ తెగలో కలపడం వల్ల వివిధ రాష్ట్రాల నుంచి వలసలు పెరిగి ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు కన్నయ్య, దనసరి రామ్మూర్తి, వీరభద్రం, పుల్లయ్య, రామారావు, నాగేంద్ర, నర్సయ్య, పాయంబాబు, ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నాలుగు కాళ్ల కోడిపుంజు



అశ్వారావుపేట రూరల్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): సాధారణంగా కోడికి రెండు కాళ్లు మాత్రమే ఉంటాయి. ఒక వేళ మూడు కాళ్లు ఉన్న కోడిపుంజు అంటే అరుదుగానే ఉంటుంది. కాని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ కోడిపుంజు ఏకంగా నాలుగు కాళ్లను కలిగి ఉంది. అశ్వారావుపేట మండలంలోని నారంవారిగూడెం కాలనీకి చెందిన నరదల నాగరాజు అనే వ్యక్తి తన ఇంట్లో కోళ్లను పెంచుకుంటున్నాడు. తన ఇంట్లో పుట్టిన పిల్లల్లో ఓ కోడిపుంజు నాలుగు కాళ్లతో జన్మించింది. నాలుగు కాళ్లతో పుట్టిన కోడిపుంజును నాగరాజు ప్రత్యేక శ్రద్ధతో పెంచుతున్నాడు. నాలుగు కాళ్లతో పుట్టిన పుంజు పోటీలకు సిద్ధం అవుతుందని నాగరాజు తెలిపారు. నాలుగు కాళ్లతో ఉన్న పుంజును చూసిన వారు ఆశ్చర్యానికి గురవుతున్నారు. జన్యుపరమైన లోపం వలన పుంజుకు నాలుగు కాళ్లు వచ్చి ఉంటాయని పశువైద్యురాలు స్వప్న తెలిపారు.

అండమాన్ ఎక్స్‌ప్రెస్‌లో కొండచిలువ

ఖమ్మంక్రైం, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): అండమాన్ ఎక్స్‌ప్రెస్‌లో కొండచిలువ ఉండడంతో ప్రయాణీకులు ఆందోళన చెందారు. ఈఘటన సోమవారం రాత్రి జరిగింది. వరంగల్ నుంచి విజయవాడ వస్తున్న అండమాన్ రైలులోని ఎస్-2 కోచ్ బాత్‌రూం వద్ద కొండచిలువ పాము ఉండడంతో ప్రయాణీకులు గమనించి ఆందోళన చెందారు. వెంటనే రైల్వేటీటీకి తెలపడంతో రైలు మహబూబాబాద్ దాటడంతో ఖమ్మం ఆర్‌పీఎఫ్ పోలీసులకు సమాచారం అందించారు.

దీంతో ఆర్‌పీఎఫ్ సీఐ బుర్ర సురేష్‌గౌడ్ రైలు ఖమ్మం రైల్వేస్టేషన్‌కు చేరుకునేలోపే నగరానికి చెందిన స్నేక్‌క్యాచర్ మస్తాన్‌ను పిలిపించారు. రైలు ఆగిన వెంటనే రైలులో బాత్‌రూం వద్ద ఉన్న కొండచిలవను మస్తాన్ పట్టుకున్నారు. దీంతో రైల్వే సిబ్బంది, సీఐ సురేష్ గౌడ్ స్నేక్ క్యాచర్ మస్తాన్‌ను అభినందించారు.


కొండచిలువను పట్టుకున్న మస్తాన్

ఏకాదశి అధ్యయనోత్సవాల తేదీలు ఖరారు

డిసెంబరు 20 నుంచి వేడుకలు
29న గోదావరిలో స్వామివారికి తెప్పోత్సవం
30న ఉత్తరద్వారంలో దర్శనం ఇవ్వనున్న రామచంద్రమూర్తి
ఆ పది రోజుల పాటు నిత్యకల్యాణాల నిలిపివేత



భద్రాచలం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో డిసెంబరు 20 నుంచి జనవరి 9 వరకు శ్రీ వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలను నిర్వహించనున్నారు. 20 నుంచి పగల్‌పత్తు ఉత్సవాలు నిర్వహించనుండగా 30 నుంచి రాపత్తు సేవలు ప్రారంభం కానున్నాయి. డిసెంబరు 29న పవిత్ర గోదావరిలో శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి తెప్పోత్సవం నిర్వహించనున్నారు. కాగా వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని డిసెంబరు 30న ఉత్తరద్వారంలో స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఇదిలా ఉండగా విలాసోత్సవాలు జనవరి 10 నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. జనవరి 16న విశ్వరూప సేవను భద్రాద్రి రామాలయంలో నిర్వహించనున్నారు.

20 నుంచి పగల్‌పత్తు ఉత్సవాలు

వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా డిసెంబరు 20 నుంచి పగల్‌పత్తు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సమయంలో దశావతార అలంకారాల్లో స్వామి వారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతి రోజు ఒక అవతారంలో స్వామి వారు భక్తులకు దర్శనమిస్తారు. 20న మత్స్యవతారం, 21న కూర్మావతారం, 22న వరాహ, 23న నరసింహ, 24న వామన, 25 పరశురామ, 26న శ్రీరామ, 27 బలరామ, 28న శ్రీకృష్ణ అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. 29న తిరుమంగై ఆళ్వారు పరమపదోత్సవం నిర్వహించనుండగా గోదావరిలో తెప్పోత్సవం నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా 30నుంచి రాపత్తు సేవలు ప్రారంభం కానున్నాయి.

డిసెంబరు 20 నుంచి నిత్యకల్యాణాలు నిలిపివేత

అధ్యయనోత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న పగల్‌పత్తు ఉత్సవాల కారణంగా డిసెంబరు 20 నుంచి 30 వరకు నిత్యకల్యాణాలను నిలిపివేయనున్నారు. దశావతారాల సమయంలో ప్రతి రోజు స్వామి వారికి ప్రత్యేక అలంకారంలో తిరువీధి సేవ నిర్వహిస్తారు. డిసెంబరు 16 నుంచి జనవరి 16 వరకు ప్రత్యేక ఉత్సవాల కారణంగా సంధ్యాహారతి నిర్వహించరు. జనవరి 14న బోగి పండుగ నాడు గోదాకల్యాణం కారణంగా సీతారామ కల్యాణం నిర్వహించరు.

చేగొమ్మలో పర్యటించిన ఖమ్మం ఎంపీ

స్వగ్రామానికి వెళ్లిన రఘురాంరెడ్డికి సాదరంగా స్వాగతం పలికిన గ్రామస్థులు
పేరుపేరునా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎంపీ
స్థానిక పాఠశాల భవనం పరిశీలన
స్థానికులకు అండగా ఉంటానని హామీ



చేగొమ్మ గ్రామస్థులతో ముచ్చటిస్తున్న ఎంపీ రఘురాంరెడ్డి

కూసుమంచి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి తన స్వగ్రామం చేగొమ్మలో మంగళవారం పర్యటించారు. ఆయనకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి గ్రామ పెద్దలు, వృద్ధులను పలకరిస్తూ పేరుపేరునా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు స్థానికులకు ఏ కష్టం వచ్చినా బయపడవద్దని ధైర్యం చెబుతూ నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. ఏం పెద్దాయన ఎలాఉన్నావ్..? ఆరోగ్యం బాగుంటుందా.. అంటూ పలకరిస్తూ అందరి మన్ననలు పొందారు. తొలుత కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ శ్రీను తండ్రి వెంకన్న ఇటీవల మృతిచెందగా, వారి నివాసానికి వెళ్లిన ఆయన వెంకన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పాఠశాల భవనం పరిశీలన

గ్రామంలోని ఉన్నత పాఠశాల భవనాన్ని ఎంపీ రఘురాంరెడ్డి పరిశీలించారు. తరగతి గదులను, నిరుపయోగంగా ఉన్న పై అంతస్థును పరిశీలించారు. ఈ మేరకు అవసరమైన మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ వెంట సీనియర్ నాయకులు సుడిగాలి కిషన్‌రావు, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కొండపర్తి సురేష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

రొట్టమాకురేవు కవిత్వ అవార్డులకు ఎంపిక

త్వరలో ప్రదాన సభ : యాకుబ్



కవి యాకుబ్

కారేపల్లి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): పన్నెండు ఏళ్లుగా తన తండ్రి షేక్ మహమ్మద్ మియా స్మృత్యర్థం కవులను కవిత్వ అవార్డులకు ఎంపిక చేస్తున్నామని, ఈ ఏడాది కూడా కవుల ఎంపిక జరిగిందని ప్రముఖ కవి షేక్ యాకుబ్ తెలిపారు. ఈ మేరకు ఆయన త్వరలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 2022 నుంచి 2024 వరకు వెలువడిన కవితా సంపుటల నుంచి నాలుగు కవితా సంపుటలను సెలక్షన్ కమిటీ ఎంపిక చేసిందన్నారు. వాటిలో సిరిసిల్లకు చెందిన నాగిళ్ల రమేష్ రచించిన వల్లకొడిసె వన్నెకాడు, హైదరబాద్‌కు చెందిన జూపాక సుభద్ర రచించిన తెలంగాణి కైతల దొంతులు, మహబూబాబాద్‌కు చెందిన రహిమొద్దీన్ రచించిన కలలరంగు, ఏపీలోని శ్రీకాకుళానికి చెందిన కంచరాన భుజంగరావు రచించిన నీటి గింజలు కవితా సంపుటిలు ఎంపికయ్యాయన్నారు. వారికి తన తండ్రి షేక్ మహమ్మద్ మియా, తన గురుసమానులైన మాజీ ఎమ్మెల్యే కేఎల్ నరసింహారావు, తన మామ పురిటిపాటి రామిరెడ్డి పేరిట ఈ అవార్డులను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఈ కార్యక్రమం వివరాలు వెల్లడిస్తామని యాకూబ్ ప్రకటనలో తెలిపారు.

1న ఎస్‌జీఎఫ్ అండర్-14 ఫుట్‌బాల్ ఎంపికలు

ఖమ్మంస్పోర్ట్స్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబరు 1న రఘునాథపాలెం మండలంలోని వీవీ.పాలెం వద్ద గల సెడార్‌వ్యాలీ పాఠశాలలో అండర్-14 బాలుర, బాలికల ఫుట్‌బాల్ ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎస్‌జీఎఫ్ బాధ్యులు వై.రామారావు, కె.ఆదర్శ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు నవంబరు 3 నుంచి 5 వరకు వికారాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పాల్గొనాల్సి ఉంటుంది. ఈ మేరకు వారు 2వ తేదీనే బయలు దేరాల్సి ఉన్నందున అందుకు తగ్గ వ్యక్తిగత ఏర్పాట్లు చేసుకొని ఎంపికలకు హాజరుకావాలని కోరారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ జనన ధ్రువీకరణ పత్రంతో పాటు ఆధార్, స్టడీ, ఫొటోతో సాయంత్రం 3గంటల కల్లా ఎంపికలు నిర్వహించే వేదికల వద్దకు చేరుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9989647696 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఆళ్లపల్లి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన సంఘటన ఆళ్లపల్లి మండలంలో మంగళవారం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా.. సీతనగరం గ్రామానికి చెందిన అశోక్ తన కుమాడు వరుణ్‌తేజ్‌కు సుస్తీ చేసింది. దీంతో మరో వ్యక్తితో కలిసి బైక్‌పై కుమారుడిని మర్కోడు ఆర్ఎంపీ వద్దకు తీసుకువస్తున్న క్రమంలో బండారుగూడెం దగ్గరలో ఓ మూలమలుపులో ఆర్‌టీసీ బస్సు వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను క్రాస్ చేస్తుండగా బస్సు చివరి భాగం వీరి బైక్‌కు తగిలి కిందపడడంతో గాయాలపాలైనారు. దాంతో స్థానికులు ముగ్గురినీ మర్కోడు ఆర్ఎంపీ దగ్గరకు తీసుకువచ్చి ప్రథమ చికిత్స అందించి, 108లో ఆళ్లపల్లి పీహెచ్‌సీకి తరలించారు. ఈ విషయంలో ఆర్‌టీసీ డ్రైవర్ మాత్రం బైక్‌కు బస్సు తగలలేదని, గాయపడిన వారు బస్సు తగిలిందనడంతో ఇద్దరి మధ్య ఘర్షణ ఏర్పాడింది. చివరకు స్థానికుల, పోలీసుల ఆధ్వర్యంలో గొడవ సద్దమనిగింది.

చికిత్స పొందుతూ యువకుడి మృతి



లింగరాజు (ఫైల్)

తిరుమలాయపాలెం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): పురుగులు మందు తాగి.. చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతిచెందిన ఘటన మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రఘునాథ పాలెంకు చెందిన గౌని లింగరాజు (25) తరుచు అనారోగ్యంకు గురవుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తిచెంది సోమవారం చేనులో గడ్డిమందు తాగి ఆత్మహత్యయత్నం చేశాడు. గమనించిన గౌని నాగేశ్వరరావు అనే వ్యక్తి విషయం కుటుంబ సభ్యులకు తెలపగా వారు ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున లింగరాజు మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ జగదీష్ తెలిపారు.

అత్యాచారయత్నం కేసులో ఏడాది జైలు

కొత్తగూడెం లీగల్, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి): అన్నపురెడ్డిపల్లె మండలం బుచ్చన్నపేట గ్రామానికి చెందిన టి.వెంకటేశ్వర్లు తన మైనరు కుమార్తెపై అదే మండలం మర్రిగూడెంకు చెందిన కాకా వీరరాఘవులు 2022 అక్టోబరు 24న తన పత్తి చేలో అత్యాచారయత్నం చేయగా చుట్టుపక్కల చేనులో పనిచేస్తున్న వారు అడ్డుకున్నారు. దీనిపై మర్రిగూడెంలోని ఓ పెద్ద మనిషికి చెప్పి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లగా అక్కడ విచారణ జరగలేదని, తన కూతురు తీవ్ర మనస్థాపం చెంది 2022 అక్టోబర్ 29న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు 2022 అక్టోబర్ 30న అన్నపురెడ్డిపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి హెడ్ కానిస్టేబుల్ జి.పుల్లారావు కేసు నమోదు చేశారు. అప్పటి ఇన్‌స్పెక్టర్ జే.వసంతకుమార్ దర్యాప్తు చేసిన అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 17 మంది సాక్షుల విచారించిన అనంతరం కాక వీరరాఘవులుపై నేరం రుజువు కాగా ఒక సంవత్సరం జైలుశిక్ష, రూ.పది వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

పోక్సో కేసులో 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

కొత్తగూడెంలీగల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): పోక్సో కేసులో వ్యక్తికి కఠిన కారాగార శిక్షవిధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (పోక్సో స్పెషల్‌జడ్జి) జస్టిస్ ఎస్.సరిత మంగళవారం తీర్పుచెప్పారు. వివరాలు ఇలా ఉన్నాయి. మణుగూరు మండలం, వాగు మల్లారంకు చెందిన ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదులో ఓ మైనర్ బాలికపై మణుగూరు మండలం జానంపేటకు చెందిన గాడిద శ్రీనివాస్ అత్యాచారయత్నం చేశాడు. దీనిపై 2024 జూన్12న మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇన్‌స్పెక్టర్ సతీష్ కేసు నమోదు చేశారు. ఈ మేరకు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ బి.రవీందర్‌రెడ్డి దర్యాప్తు చేసిన అనంతరం కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయగా 11 మంది సాక్షులను విచారించారు. ఈ మేరకు శ్రీనివాస్‌పై నేరం రుజువు కాగా 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.పది వేల జరిమానా చెల్లించాలని, జరిమానా చెల్లించని యెడల ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (పోక్సో స్పెషల్‌జడ్జి) జస్టిస్ ఎస్.సరిత తీర్పు చెప్పారు.

చలికాలం.. ఆరోగ్యం భద్రం

చలిగాలుల నేపథ్యంలో అప్రమత్తత అవసరం
'మొంథా' ప్రభావంతో రెండు రోజులుగా మరింత చల్లదనం



ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల రద్దీ

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి) : పొగమంచుతో వాతావరణంలో చాలా మార్పులు వచ్చాయి. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు రావడంతో చలిగాలులకు ప్రజలు విలవిల్లాడుతున్నారు. గత రెండు రోజులుగా చలిగాలులకు జలుబు, వొల్లునొప్పులు, జ్వరాలతో జనం ఆస్పత్రుల పాలవుతున్నారు. ప్రతి ఇంట్లోనూ ఒకరిద్దరు జలుబు, జ్వరంతో బాధపడుతున్నారు. అంతేకాదు ఈ కాలంలో ఆరోగ్య సమస్యలు అధికంగా వస్తాయని వైద్యులు చెబుతున్నారు. రోజురోజుకు చలి తీవ్ర పెరుగుతున్న నేపథ్యంలో పలు జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఆస్తమా, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారితో పాటు వృద్ధులు, చిన్నారులు మరింత అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు.

అప్రమత్తంగా ఉండాల్సిందే...!

చలికాలంలో చలిగాలులకు రక్తప్రసరణ తగ్గి గుండెపోటు వచ్చే ప్రమాదం లేకపోలేదు. దీన్ని అధిగమించేందుకు ప్రతి నిత్యం కనీసం గంట పాటు వాకింగ్, రన్నింగ్ చేస్తుండాలి. ఉదయం కాచి చల్లార్చిన నీరు మాత్రమే తాగాలి. శరీరంలో నీటిశాతాన్ని కాపాడుకునేలా పండ్లు తినాలి. పిల్లలు, వృద్ధులు నిమోనియా బారిన పడకుండా జాగ్రత్తపడాలి. చల్లని గాలులకు, మంచులో ఎక్కువసేపు ఉండొద్దు. పిల్లలకు ముందే న్యుమోనియా టీకా వేయించాలి. సిట్రస్ అధికంగా ఉండే పండ్లు తీసుకోవాలి. చలిగాలులకు బయటకు వెళ్లొద్దు. ముక్కు, నోటికి మాస్కులు ధరించాలి. ప్రధానంగా గుండె జబ్బులు, అధిక రక్తపోటు, మధుమేహం ఉన్నవారు ఎండవచ్చాకే ఉదయపు నడక ప్రారంభించాలి.

జాగ్రత్తలు పాటించాలి

- డాక్టర్ రాంప్రసాద్, జనరల్ మెడిసిన్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు, ఖమ్మం



చలికాలంలో జలుబు, చర్మవ్యాధులు, శ్వాస కోశ, నిమోనియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. జలుబును నిర్లక్ష్యం చేయవద్దు. డాక్టర్ల సూచనతో మాత్రమే యాంటిబయాటిక్ మాత్రలు వాడుకోవాలి. వేడివేడిగా ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. చల్లని పదార్థాలు, కూల్‌డ్రింక్లు, ఐస్క్రీంలకు దూరంగా ఉండాలి. శరీరం పొడిబారకుండా చూసుకోవాలి. ప్రత్యేకంగా పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేకశ్రద్ధ కనబరచాలి.

అగ్రవర్ణాల దోపిడీ పాలనకు చరమగీతం పాడాలి

రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలి
కొత్తగూడెం చేరుకున్న సామాజిక చైతన్య రథయాత్ర
తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, అక్టోబరు28 (ఆంధ్రజ్యోతి): అగ్రవర్ణాల దోపిడీ పాలనకు చరమగీతం పాడాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షుడు (టిఆర్ఎల్‌డి), మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్ అన్నారు. మంగళవారం సామాజిక చైతన్య రథయాత్ర కొత్తగూడెంకు చేరుకున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల కాలంలో బీసీల చైతన్యం పెల్లు బిగ్గించి వచ్చిందని, అగ్రవర్ణాల దోపిడీ పాలనను అంతమొందించాలంటే ఈ వర్గాల ప్రజలు ఎస్సీ, ఎస్టీలతో జత కట్టి రాజ్యాధికారాన్ని సాధించాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ దోపిడి పాలన కుటుంబ పాలన, ధృతరాష్ట్ర పాలన అంతమై కాంగ్రెస్ పాలన వచ్చిందని ఆరోపించారు. అసలు జోనల్ సిస్టం తెలంగాణలో అవుతుందో లేదో తెలియదు కానీ సీఎం కుటుంబ సభ్యులు వారి అనుచరులు ఈ రాష్ట్రాన్ని జోనల్‌గా విభజించి భూదందాలకు, అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. సింగరేణి సంస్థ లాభాల ఆపేక్షతో పర్యావరణానికి తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుందని, తక్షణమే ఓపెన్ కాస్ట్ మైనింగ్ ఆపివేసి అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలన్నారు. అండర్ గ్రౌండ్ మైనింగ్ మాత్రమే చేయాలి అని గుర్తు చేశారు. సింగరేణి సంస్థలో విపరీతమైన అవినీతి దోపిడీ జరుగుతున్నాయి అని అంటూ 49 శాతం కేంద్ర వాటా ఉందని, కావున సీబీఐతో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరులలో పూర్తి స్థాయిలో పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలను సంవత్సరం లోపు భర్తీ చేస్తాము అని చెప్పి నిరుద్యోగులను వంచించింది. ఈ రెండు లక్షల ఖాళీలను భర్తీ చేయాలని ఆర్ఎల్‌డి తరుపున డిమాండ్ చేస్తున్నాము. నిరుద్యోగ భృతి కూడా పాత బకాయిలతో సహా చెల్లించాలని ఆర్ఎల్‌డి డిమాండ్ చేస్తోంది. నిరుద్యోగులకు శిక్షణ ఇస్తామని ఆడంబరంగా ప్రారంభించిన స్కిల్ యూనివర్సిటీ సంవత్సరం గడిచిన ఒక బ్యాచ్‌కి కూడా శిక్షణ ఇవ్వలేకపోయింది. టిఆర్ఎల్‌డి ఆధ్వర్యంలో జాతీయ స్కిల్ మినిస్టర్ , ఆర్ఎల్‌డి జాతీయ అధ్యక్షులు జయంత్ సింగ్ సహకారంతో ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ, వరంగల్ జిల్లా ప్రతీ రెండు నెలలకు ఒక సారి జాబ్ మేళాలు నిర్వహించి యువతకి శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో టిఆర్ఎల్‌డి భద్రాద్రి, ఖమ్మం జిల్లాల అధ్యక్షులు కట్ట సతీష్, ఎస్‌కె.జానీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు ప్రసాద్, కుదురుపాక మీనాక్షి, మల్లెల రామనాధం, సోమేష్ గౌడ్, వీరస్వామి, జూపల్లి రాములు, రఘు, సత్యనారాయణ, మాధవి పాల్గొన్నారు.

దేశాభివృద్ధి వైపు యువత చూపు

బీజేపీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి

ఇల్లెందు టౌన్; అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ తీసుకువస్తున్న దేశాభివృద్ధి వైపు ఇతర దేశాల్లో ఉన్న యువత ఆకర్షితులవుతున్నారని బీజేపీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఇల్లెందులో జరిగిన కార్యక్రమంలో ఆస్ట్రేలియాలో ఉండే ఎన్ఆర్ఐ దరావత్ మోహన్‌లాల్ బీజేపీలో చేరారు. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలో దేశ గౌరవాన్ని పెంపొందిస్తున్న ప్రధాని మోడీ పట్ల విదేశాల్లో ఉన్న భారతీయులు అభినమానం చూపుతున్నారని వివరించారు. దేశ యువతలో 85 శాతం బీజేపీ వైపుకు మళ్లు తున్నారని రానున్న రోజుల్లో బీజేపీ మరింత బలపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఐ దరావత్ మోహన్ లాల్ మాట్లాడుతూ.. విదేశాల్లో ఉన్నప్పటికీ దేశ గౌరవం పెంపొందిచడం పట్ల ఆనంద పడుతున్నానని హర్షం వ్యక్తం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా అధికార ప్రతినిధి బూక్యా శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు సుచిత్ర పాసి, సినియర్ నాయకులు మిర్యాల వెంకటేశ్వరరావు పోనూరి రామచంద్రయ్య, జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్,సునితా సతీష్, మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ఆసుపత్రికి తరలించిన పాఠశాల యాజమాన్యం
పాల్వంచలో ఘటన
వెల్లువెత్తుతున్న అనుమానాలు



పాఠశాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

పాల్వంచ, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నవభారత్ ప్రాంతంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని మంగళవారం ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన తోటి విద్యార్థులు, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం ఆమెను పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలివీ.. ఖమ్మంరూరల్ మండలానికి చెందిన ఓ విద్యార్థిని (15) ఉదయం ప్రేయర్‌కు సిద్ధమవుతుండగా.. అదే గురుకులంలో ఇంటర్ చదువుతున్న ఓ విద్యార్థిని ఆమెతో వాగ్వాదానికి దిగడంతో పాటు అకారణంగా చేయిచేసుకుంది. ఇదే సమయంలో చేతిని కొరికింది. ఈ విషయం తెలుసుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ ఇంటర్ విద్యార్థినిని కాకుండా పదో తరగతి విద్యార్థినిని మందలించారు. దాంతో తన తప్పు లేకపోయినా ప్రిన్సిపాల్ తననే మందలించిందన్న మనస్తాపానికి గురైన పదో తరగతి విద్యార్థిని ప్రేయర్‌కు వెళ్లకుండా గదిలోనే ఉంది. తోటి విద్యార్థినులు ప్రేయర్‌కు వెళ్లిన సమయంలో ఆ విద్యార్థిని గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. అయితే సదరు విద్యార్థిని ప్రేయర్‌కు రాకపోవడంతో అప్రమత్తమైన తోటి విద్యార్థినులు ఆమె రాలేదన్న విషయాన్ని అధ్యాపకులకు చెప్పగా.. వారంతా ఆ గది వద్దకు వెళ్లి చూడగా అప్పటికే ఉరేసుకుని కనిపించడంతో ఆమెను కిందకు దించి పోలీసులు, ఉన్నతాధికారులకు సమాచారమిచ్చారు. వెంటనే పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. ప్రస్తుతం విద్యార్థిని చికిత్స పొందుతోంది. సంచలనంగా మారిన ఈ ఘటనపై తోటి విద్యార్థులు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాల నాయకులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే సాంఘిక సంక్షేమశాఖ అధికారులు మాత్రం ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం ఆ అనుమానాలకు బలం చేకూర్చుతోందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ప్రజల మనిషి 'పొంగులేటి'

వైరాలో ఘనంగా మంత్రి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, బొర్రా రాజశేఖర్

వైరా, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజ ల మనిషి అని, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి చట్టాలతో తెలంగాణ రాష్ట్రంలో ఉదయిం చే సూర్యుడిలా పేద ప్రజల హృదయాల్లో వెలుగులు నింపారని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కొనియాడారు. మంగళవారం వైరాలో ఘనంగా నిర్వహించిన మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్‌చైర్మన్ బొర్రా రాజశేఖర్ పాల్గొని కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. వైరా శాంతినగర్ నుంచి జాతీయ ప్రధాన రహదారిపై కాంగ్రెస్ శ్రేణులు బైక్ ర్యాలీ ఆతర్వాత కొంతదూరం ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పొంగులేటి జన్మదిన వేడుకలు జరిపారు. మునిసిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, ఏఎంసీ చైర్మన్ బోళ్ల గంగారావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగా రావు, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతరాములు, నాయకులు ధార్న రాజశేఖర్, పణితి సైదులు, మిట్టపల్లి నాగి, మచ్చా బుజ్జీ, దొడ్డా పుల్లయ్య, జాలాది రామకృష్ణ, చెరుకూరి కిరణ్, గడిపూడి రామకృష్ణ, శ్రీరామనేని తిరుపతిరావు, రాం పూడి రోశయ్య, ఇటుకాల మురళీ, గరిడేపల్లి కిషోర్, వీరంశెట్టి సీతరాములు, పమ్మి అశోక్ పాల్గొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో ఎవరికీ మద్దతు లేదు!

● **తన మద్దతు ఉందంటూ చేస్తున్న ప్రచారంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం**

ఖమ్మం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో తాను ఎవరికీ మద్దతు ఇవ్వడంలేదని, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా చాంబర్ ఆఫ్ కామర్స్ ఉండాలన్నదే అభిమతమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తన మద్దతు కొందరికి ఉందంటూ చేస్తున్న ప్రచారంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈమేరకు మంగళవారం మంత్రి తుమ్మల విడుదల చేసిన ప్రకటనలో చాంబర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కొందరు నా మద్దతు ఉందంటూ ప్రచారం చేయడాన్ని ఖండించారు. కార్మిక సంఘాలు, ట్రేడ్ యూనియన్లు, పార్టీలు, రాజకీయాలకతీతంగా పని చేయాలన్నదే నా అభిమతమని, తమకు నచ్చిన నాయకులను ప్రజాస్వామిక పద్ధతిలో ఎన్నుకోవడం మంచిదని సూచించారు. నవంబరు 16న జరిగే చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో వ్యాపారులు, వ్యాపార సంస్థల సంక్షేమం కోసం పనిచేసే వారిని ఎన్నుకోవాలని, ఖమ్మంలో ప్రశాంతంగా వాణిజ్య, వ్యాపారాలు జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అనేది ఖమ్మం అభివృద్ధిలో కీలకమని, మంచి వ్యక్తులను ఎన్నుకోవడం ద్వారా అందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. పోటీదారులు ఎవరూ నాపేరు వాడుకోవద్దని సూచించారు.

కృషివిజ్ఞాన కేంద్రాలతో కర్షక ప్రగతికి దోహదం

భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

కొత్తగూడెం అర్బన్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రైతులు సమగ్రాభివృద్ధికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకమని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం కృషివిజ్ఞాన కేంద్రం (కేవీకే)ను కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. సేంద్రీయ సాగుకు రైతులను ప్రోత్రహించడం, సాంకేతికతతో అధిక దిగుబడి సాధనకు తోడ్పాటు అందించడంతో పాటు రైతు ఆర్థిక ప్రగతే లక్ష్యంగా కేవీకే ముందుకు సాగాలన్నారు. అనంతరం గిరిజన ఉపాధి పథకం కింద నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో ఇల్లెందు మండలంలో పోపెల్లి గ్రామ రైతులతో మాట్లాడి పట్టు పురుగుల పెంపకం, విప్పపువ్వు, సాగు, సమగ్ర వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. గిరిజన రైతులకు టార్పాలిన్, వ్యవసాయ సామగ్రిని కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ టి.భరత్, శాస్త్రవేత్తలు డాక్టర్ హేమ శరత్ చంద్ర, బి.శివ, రైతులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల దరఖాస్తుల గడువు పెంపు

ఖమ్మం ఖానాపురంహవేలి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లాలోని మైనారిటీ విద్యార్థులకు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బుద్ధ, పార్శి) కళాశాల యాజమాన్యాలు 2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్‌మెట్రిక్ ఉపకార వేతనాలకు దరఖాస్తు గడువును 2026 డిసెంబరు 31వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి మహమ్మద్ ముజాహిద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురికి శిక్ష

దమ్మపేట, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి) : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుపడిన ఆరుగురికి దమ్మపేట కోర్టులో శిక్షపడినట్లు ఎస్ఐ సాయికిషోరెడ్డి మంగళవారం తెలిపారు. వివరాల ప్రకారం పోలీసు తనిఖీల్లో పట్టుబడిన ఆరుగురిని దమ్మపేట జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి బి.భవాని విచారించి రెండు రోజుల శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. దమ్మపేట మండల ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని వాహన యజమానులను కోరారు. పోలీసుల తనిఖీలో పట్టు బడితే శిక్ష తప్పదని ఎస్.ఐ సాయికిషోర్‌రెడ్డి తెలిపారు.



ఎల్‌వోసీ అందజేత



చెక్కు అందిస్తున్న యుగంధర్

ఖమ్మంఅర్బన్,అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): తలనొప్పి సమస్యతో బాధపడుతున్న రోగికి వైద్యచికిత్సకు అవసరమైన రూ.2.50 లక్షల ఎల్‌వోసీ చెక్కును రాష్ట్రయువజన నేత తుమ్మల యుగంధర్ బుధవారం అందజేశారు. రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్‌కు చెందిన భూక్యా ఉపేందర్ కొంతకాలంగా తీవ్రతలనొప్పి సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. వైద్యచికిత్స కోసం ఎల్ఓసీ అందించాల్సిందిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. దీంతో బాధితుడికి ఎల్ ఓసీని అందించారు.

తొలుగుతున్న అవినీతి ముసుగు

- బిల్‌కలెక్టర్ల స్థానచలనంతో వెలుగులోకి..
- కేఎంసీలో వార్డు ఆఫీసర్ల పరిధిలోకి అన్ని డివిజన్లు



ఖమ్మంకార్పొరేషన్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థలో గతంలో రెవెన్యూ విభాగంలో పనిచేసిన కొంతమంది బిల్ కలెక్టర్లు అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. గతంలో బిల్ కలెక్టర్లుగా పనిచేసిన వారిని సొంత శాఖలకు పంపారు. దీంతో ఖమ్మం నగరంలోని అన్ని డివిజన్లు వార్డు ఆఫీసర్ల పరిధి లోకి వచ్చాయి. అయితే గతంలో బిల్ కలెక్టర్లుగా పనిచేసిన వారిలో కొంతమంది లోపాయికారిగా ఇంటినెంబర్లు పంపిణీ నుంచి ట్రేడ్ లైసెన్స్‌లు మంజూరు వరకు అనేక అక్రమాలకు పాల్పడ్డారు. కమర్షియల్ భవనాలు, నివాసాలకు ఖచ్చితమైన కొలతలు వేయకుండా తక్కువగా నమోదు చేసి పరోక్షంగా కమర్షియల్, నివాసాల భవనాల యజమానులకు సహకరించి వారినుంచి కొన్ని డబ్బులు తీసుకునే వారు. అయితే ఇప్పుడు బిల్ కలెక్టర్లు స్థానంలో వార్డుఆఫీసర్లు వెళ్లి పూర్తి స్థాయిలో పారదర్శకంగా సర్వేలు నిర్వహించారు. ఫలితంగా రెవెన్యూలో అవినీతి ముసుగులు తొలగిపోతున్నాయి. మంగళవారం ఓ ట్రేడ్‌లైసెన్స్ వ్యవహారం కేఎంసీలో చర్చకు దారి తీసింది. గతంలో ఓ బిల్‌కలెక్టర్ మధ్యవర్తి ద్వారా ట్రేడ్‌లైసెన్స్ ఇవ్వకుండానే సహకరించారు. ఇప్పుడు వార్డు ఆఫీసర్లు వెళ్లి జరిమాన విధిస్తామని నిబంధనలు చెప్పటంతో అవినీతి బాగోతం బయట పడింది. ఇటీవల కాలంలో ఇటువంటి రెవెన్యూ అవినీతి బయట పడుతున్నా గతంలో పనిచేసిన బిల్ కలెక్టర్లపై చర్యలకు కేఎంసీ అధికారులు కలెక్టర్‌కు సిఫారసులు చేయటం లేదని తెలుస్తోంది.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలి

- మేయర్ పునుకొల్లు నీరజ
- మురుగు,వరదనీరుపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష



అధికారులతో మాట్లాడుతున్న మేయర్

ఖమ్మంకార్పొరేషన్, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ఖమ్మం నగరంలో ప్రణాళికాయుతంగా అభివృద్ధి పనులు చేపట్టాలని మేయర్ పునుకొల్లు నీరజ పేర్కొన్నారు. మంగళవారం కేఎంసీ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో మేయర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇటీవల కాలంలో చేపట్టిన డ్రెయినేజీలు, అండర్ డ్రెయినేజీలు, కాల్వలు, రహదారుల వెడల్పు నిర్మాణాల పనులపై సమీక్షించారు. డివిజన్లలో అంతర్గతరహదారుల పనులపై ప్రత్యేకంగా కార్యచరణ చేయాలని, ప్రజలకు అభిప్రాయాల మేరకు అభివృద్ధి పనులుచేయాలని ఆదేశించారు. 25, 26, 37 డివిజన్లలో జరుగుతున్న డ్రెయినేజీల నిర్మాణంపై పలు సూచనలు చేశారు. క్రైమ్‌పోలీసుస్టేషన్ ఎదుట నిర్మాణంలో ఉన్న కాల్వర్టు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. రిక్కాబజార్ ప్రాంతంలో కొత్త కల్వర్టు నిర్మాణంతో స్థానికంగా ఇబ్బందులు ఎదురైతున్నాయని త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. రెండురోజుల్లో వేగంగా పనులు పూర్తి చేసి తనకు తెలియజేయాలని ఆదేశించారు. ఈఈ కృష్ణలాల్ మరియు డీఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'చాంబర్' నామినేషన్లు



నామినేషన్ పత్రాలు అందిస్తున్న కురువెళ్ల ప్రవీణ్‌కుమార్

ఖమ్మంమార్కెట్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): 'చాంబర్ ఆఫ్ కామర్స్' ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండోరోజు కోలాహలంగా కొనసాగింది. ఈ సందర్భంగా మంగళవారం వర్తక సంఘ భవన్‌లో అధ్యక్ష, కార్యదర్శులుగా పోటీ చేస్తున్న కురువెళ్ళ ప్రవీణకుమార్, గొడవర్తి శ్రీనివాసరావు ప్యానల్ నుంచి సభ్యులు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారి, అడ్వకేట్ పీబీ. శ్రీరాములుకు అందచేశారు. అధ్యక్ష పదవికి ఇద్దరు, ఉపాధ్యక్ష పదవికి ఒకరు, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారి పదవికి ఒక్కోటి, సెంట్రల్ ఈసీ మెంబర్ పదవికి5 మొత్తం 44మంది పోటీదారులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని క్రిష్ణారావు, మాజీ అధ్యక్షుడు కొప్పు నరేష్‌కుమార్, చెరుకూరి క్రిష్ణమూర్తి, గుర్రం ఉమామహేశ్వరరావు, తూములూరి లక్ష్మీనర్సింహరావు, మాటేటి నాగేశ్వరరావు, మేడబోయిన లింగయ్య తదితరులు ఉన్నారు.

వరి కోత కోయవద్దు: ఏవో వాణి



పెరికశింగారంలో పంటలు పరిశీలిస్తున్న ఏవో వాణి

కూసుమంచి, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): మూడురోజులపాటు తుఫాను ముప్పు నేపథ్యంలో రైతులెవరూ వరికోతలు చేపట్టొద్దని కూసుమంచి మండల వ్యవసాయశాఖ అధికారి వాణి హెచ్చరించారు. మంగళవారం కూసుమంచి మండలం పెరికశింగారంలో వరిపొలాలను పరిశీలించారు. వరి కోతలు చేపట్టిన పక్షంలో ధాన్యం తడిచిపోయి నష్టపోయేప్రమాదం ఉందని తెలిపారు. పిడుగులు పడే అవకాశం ఉందని రైతులు చెట్ల కిందనిలుచోవద్దని తెలిపారు. త్వరలో ధాన్యం కొనుగోలుకేంద్రాలు ప్రారంభం కానున్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవో నవీన్, పలువురు రైతులు ఉన్నారు. రైతులకు కపాస్ కిసాన్ యాప్ గురించి ఏవో అవగాహన కల్పించారు. పత్తి విక్రయించేందుకు స్లాట్ బుకింగ్, ఫోన్ నెంబర్ అప్‌డేషన్‌పై రైతులకు వివరించారు. సీసీఐ కేంద్రాల్లో పత్తివిక్రయించుకునే రైతులు ముందుగానే ఏఈవో వద్ద పత్తితేమశాతం పరీక్షించుకుని వెళ్లాలని కోరారు. తేమ 8నుంచి 12శాతం లోపు ఉండాలన్నారు.

సీఎంను కలిసిన రావూరి



ఖమ్మంకార్పొరేషన్, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రఘునాథపాలెం మండలంలోని వీవీపాలెం సొసైటీ ఛైర్మన్ రావూరి సైదుబాబు హైదరాబాద్‌లో కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంశవారం కలిశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సీఎం కమ్మ సంఘాల సమాఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈనేపథ్యంలో ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా నుంచి అనేకమంది ప్రతినిధులు హాజరయ్యారు. కాగా ఆయన సీఎంతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఎన్నికలపై ప్రత్యేకంగా మాట్లాడారు. సీఎం వారికి దిశానిర్దేశం చేశారు.

ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

కార్యకర్తల మధ్య వేడుకలు నిర్వహించిన ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, దయాకర్‌రెడ్డి





కూసుమంచిలో కేక్‌కట్ చేస్తున్న ఎంపీ రఘురాంరెడ్డి, వరంగల్ క్రాస్ రోడ్డు, నేలకొండపల్లిలో కేకు కట్ చేస్తున్న తుంబూరు దయాకర్‌రెడ్డి

కూసుమంచి, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): రెవెన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పీసీసీ కార్యదర్శి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీఛైర్మన్ మద్దినేని స్వర్ణకుమారి, జొన్నలగడ్డ రవికుమార్, యడవల్లి రాంరెడ్డి, మదాసు ఉపేందర్, బజ్జూరి వెంకటరెడ్డి, కూసుమంచి ఇన్‌చార్జి శ్రీనివాసరెడ్డి, హఫీజుద్దీన్, మాజీ ఎంపీపీలు రామసహాయం వెంకటరెడ్డి, బాణోతు శ్రీనివాస్, బాలకృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, పరుశురాం, ఇందుర్తి వెంకటరెడ్డి, జీవన్ రెడ్డి, కేషవరెడ్డి, మల్లికార్జున్, జనార్ధన్, కొండా షైపాల్ పాల్గొన్నారు.

భారీ ద్విచక్రవాహన ర్యాలీ...

నేలకొండపల్లి: మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం నేలకొండపల్లిలో భారీ ద్విచక్రవాహన ర్యాలీని నిర్వహించారు. పొట్టి శ్రీరాములు సెంటర్‌లో మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరి దయాకర్‌రెడ్డి మంత్రి పొంగులేటి పుట్టిన రోజు కేక్‌ను కట్ చేశారు. అనంతరం దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ పాలేరును అభివృద్ధి చేయటంలో మంత్రి పొంగులేటి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, కట్టెకోల నాగార్జున, నంబూరి రామారావు, అడపాల రామారావు(పీఆర్పీ), ఈవూరి శ్రీనివాసరెడ్డి, బచ్చలకూరి నాగరాజు, రాయపూడి నవీన్, బొడ్డు బొందయ్య, కుక్కల హనుమంతరావు, చిట్టూరి అచ్చయ్య, ఆరెకట్ల గురవయ్య, వేగినాటి లక్ష్మీనర్సయ్య, యడవల్లి నాగరాజు పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్: వరంగల్ క్రాస్ రోడ్డులో మంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి,నాయకులు మద్ది మల్లారెడ్డి, రాంమూర్తి నాయక్, వెంకటరెడ్డి, బండి జగదీష్, చంద్రశేఖర్, అప్పారావు, పంతులు నాయక్, వీరభద్రం, సురేష్ పాల్గొన్నారు.

నగరంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో..



రక్తదానం చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎంపీ రఘురాంరెడ్డి, దయాకరరెడ్డి

ఖమ్మంచర్చికాంపౌండ్: రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీ రఘురాంరెడ్డి పొంగులేటి క్యాంపుకార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి తదితరులు కేక్‌కట్‌చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు. వందమందిపైగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు రక్తదానం చేశారు. అనంతరం ఎంపీ రక్తదానం చేసిన వారికి ప్రశంసాపత్రాలు అందించారు.

ఫ్రీడమ్ పార్కుకు రాయల సుభాష్‌చంద్రబోస్ పేరు పెట్టాలి

మేయర్‌కు మాస్‌లైన్ నాయకుల వినతి



మేయర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఖమ్మంకార్పొరేషన్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం సమీపంలోని ఫ్రీడమ్ పార్కుకు రాయల సుభాష్‌చంద్రబోస్ పేరు పెట్టాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు సీహెచ్ శిరోమణి, ప్రతాపనేని శోభ కోరారు. మంగళవారం మేయర్ పునుకొల్లు నీరజను కలిసి వినతిపత్రం అందించారు. రాయల సుభాష్‌చంద్రబోస్ పేరు పెట్టటం ద్వారా పోరాటాల వీరులకు గౌరవం, గుర్తింపు కలుగుతుందన్నారు. డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, కే శ్రీనివాస్, కంకణాల శ్రీనివాస్, లక్ష్మీబాయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్పొరేషన్ వద్ద సీపీఎం ధర్నా

ఖమ్మంఅర్బన్, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించనున్నట్లు సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ తెలిపారు. మంగళవారం సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన పార్టీటూటౌన్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. నగర సమస్యల పరిష్కారం కోరుతూ ఈ ధర్నా నిర్వహిస్తామన్నారు. సమావేశంలో నాయకులు బోడపట్ల సుదర్శన్, జె. వెంకన్నబాబు, చిన్న హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి కల నెరవేరుతోంది

ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇందిరమ్మ లబ్ధిదారులలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం

కామేపల్లి, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లతో పేదింటికల నేరవేరుతుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం పొన్నెకల్‌లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పరిశీలించారు. అనంతరం బర్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పండితాపురంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. రైతువేదికలో ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన రకరకాల వంటకాలను పరిశీలించి రుచి చూశారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మేకల మల్లిబాబు, ధనియాకుల హన్మంతరావు నాయకులు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మద్దిన్ని రమేష్, బొడ్డు లక్ష్మీనారాయణ, దొడ్డ వేణు, చల్లా మల్లయ్య,ఎంపీడీఓ రవీందర్, సీడీపీఓ దయామణి, సూపర్‌వైజర్లు లలితమ్మ, లక్ష్మి, క్రిష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు పునరుద్ధరించాలి

ఖమ్మంఅర్బన్,అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): నరసింహ స్వామి దేవాలయం ప్రాంతంలో వీధిదీపాలు పనిచేయక పోవటంతో ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని సీపీఐ సీనియర్ నేత మహ్మద్ సలాం అన్నారు. మంగళవారం నరసింహస్వామి గుడి ప్రాంతంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. గత వర్షాలకు పిడుగు పడి వీధి దీపాలు పాడయ్యాయన్నారు. బుర్హాన్ పురం రహదారిపై డివైడర్లు తొలగించటంతో ఏర్పడిన కంకర దిబ్బల వల్ల రాక పోకలకు తీవ్రఅంతరాయం ఏర్పడుతోందన్నారు. పొట్టి శ్రీరాములు రోడ్‌లో రోడ్డు తవ్వి గుంటలు పూడ్చక పోవటంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల శ్రీనివాసరావు, యానాల సాంబశివరెడ్డి, దుర్గానాథ్, వి.రమణ, ఎండీ. రహిమాన్,ఎండీ మజీద్,ఉపేంద్రమ్మ, ఎస్కే అక్బర్ పాల్గొన్నారు.

పంచాయతీకి ఫ్రీజర్‌బాక్స్ వితరణ



పంచాయతీ కార్యదర్శికి ఫ్రీజర్‌ను అందజేస్తున్న దృశ్యం

కామేపల్లి,అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తాళ్లగూడెం గ్రామానికి చెందిన పుచ్చకాయల నారమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె కుమార్తె మలీదు పద్మ వీరభద్రం కుమారుడు. డాక్టర్ ఉదయ్‌కిరణ్ ఆమె జ్ఞాపకార్థం ఫ్రీజర్(శవపేటికను) వితరణగా గ్రామపంచాయతీకి అందజేశారు. వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి చేతల మీదుగా పంచాయతీ కార్యదర్శి విజయ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రామయ్య నారమ్మ కుమారులు నాగరాజు, మంగయ్య కుటుంబ సభ్యులు నాయకులు నల్లమోతు లక్ష్మయ్య, జగన్నాధరెడ్డి, అప్పారావు, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

కార్మిక హక్కుల కోసం పోరాటం చేయాలి

టీయూసీఐ జిల్లా కార్యదర్శి రామయ్య

నేలకొండపల్లి, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): కార్మిక హక్కుల కోసం తిరిగి పోరాడాల్సిన దుస్థితి ఏర్పడుతున్నదని టీయూసీఐ జిల్లా కార్యదర్శి రామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం నేలకొండపల్లిలో జరిగిన టీయూసీఐ పాలేరు ఏరియా కమిటీ సమావేశంలో మాట్లాడారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలు చేసి సంపాదించుకున్న కార్మిక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. హక్కులను కాపాడుకోవటానికి కార్మికులంతా ఐక్యంగా పోరాటాలకు సిద్దం కావాలని రామయ్య పిలుపునిచ్చారు. 9న నేలకొండపల్లిలో జరుగు టీయూసీఐ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని రామయ్య కోరారు. కార్యక్రమంలో టీయూసీఐ పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు. నాయకులు పెద్దపాక వెంకన్న, యడ్లపల్లి ఉపేందర్, లెనిన్, మాధవరావు, ఆజాద్, వెంకటేశ్వర్లు, వెంకన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

మల్లెమడుగు ఆమ్ సెంటర్ సందర్శన



మల్లెమడుగు ఆమ్‌సెంటర్‌ను సందర్శించిన డీఎంహెచ్‌వో

ఖమ్మంకలెక్టరేట్, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): ముస్తాఫానగర్ పీహెచ్‌సీ పరిధిలోని టపాలగూడెం బస్తీ దవాఖానను మంగళవారం జిల్లా వైద్యాధికారి కళావతీబాయి సందర్శించారు. ఓపీ రిజిస్టర్, ఇమ్యూనైజేషన్ రిజిస్టర్లను పరిశీలించారు. ఫార్మసీ, ల్యాబ్ విభాగాలను తనిఖీ చేశారు. ప్రజలకు అందుబాటులో వుండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సమయపాలన పాటించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం పనికిరాదని, రిపోర్టులను ఆన్లైన్, ఆఫ్‌లైన్‌లో ఆలస్యం చేయకుండా పంపించాలన్నారు. అనంతరం మల్లెమడుగు ఆమ్ సెంటర్ ను సందర్శించి మెడికల్ ఆఫీసర్‌కు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

అరుణాచలానికి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

రీజినల్ మేనేజర్ సరిరామ్

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): కార్తీక పౌర్ణమి సందర్భంగా ఖమ్మంజిల్లాలోని భక్తుల సౌకర్యార్థం టీఎస్‌ఆర్టీసీ అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈబస్సులో మొత్తం 36 పుష్‌బ్యాక్ సీట్లు ఉంటాయని, ఖమ్మం నుంచి నవంబరు 3న సాయంత్రం 7గంటలకు బయలుదేరుతుందన్నారు. నవంబరు 4న ఉదయం కాణిపాక వినాయకస్వామిదర్శనం,గోల్డెన్ టెంపుల్ (వెల్లూరు) దర్శనం అనంతరం అరుణాచలంలో గిరి ప్రదక్షిణ, శ్రీఅరుణాచలేశ్వరస్వామి దర్శనం కల్పిస్తామన్నారు. టికెట్ ధర పెద్దలకు రూ.5000, పిల్లలకురూ.2530గా నిర్ణయించారు. వివరాలకోసం 9136446666, 9959225979, 9959225965 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

బీజేపీలో చేరిన ఎన్‌ఆర్‌ఐ



మోహన్‌లాల్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభాకర్‌రెడ్డి

కామేపల్లి, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అబ్బాస్‌పురం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ దారావత్ మోహన్ లాల్ బీజేపీలో చేరారు.మంగళవారం ముచ్చర్ల క్రాస్‌రోడ్ నుంచి ఇల్లెందు వరకు భారీ ర్యాలీగా వెళ్లి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నా.. బీజేపీపార్టీపై గౌరవం, మోదీపై అభిమానంతో పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. దేశంలో ఉన్న యువత 85శాతం వరకు బీజేపీ వైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా అధికార ప్రతినిధి భూక్య శ్రీను, మండల అధ్యక్షుడు జర్పల రామారావు, జిల్లా నాయకులు జాలే శ్రీను, వేముల వెంకటనారాయణ, పోలూరి రామచంద్రయ్య ఉన్నారు.

మరమ్మతులు వెంటనే పూర్తిచేయాలి

డీఈవో, అదనపు కలెక్టర్ శ్రీజ



భవిత కేంద్రంలో పెయింటింగ్‌ను పరిశీలిస్తున్న డీఈవో

కొణిజర్ల, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కొణిజర్లలోని భవిత కేంద్రాన్ని మంగళవారం డీఈవో, అదనపు కలెక్టర్ పి.శ్రీజ పరిశీలించారు. ఈసందర్భంగా భవిత కేంద్రంలో జరుగుతున్న మరమ్మతుల పనుల్లో భాగంగా పెయింటింగ్, ఎలక్ట్రికల్, టాయిలెట్‌వసతులను పరిశీలించారు.భవిత కేంద్రానికి రూ.6.75లక్షల నిధులు మంజూరుకావడంతో ఈ నిధులతో పనులు నాణ్యతగా ఉండాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ప్రత్యేకావసరాల విద్యార్థులకు అనుగుణంగా భవిత కేంద్రంలో పెయింటింగ్ ఉండాలని, ఆ విద్యార్థుల కోసం పాత టాయిలెట్‌తో పాటు కొత్తగా టాయిలెట్ నిర్మించాలని సూచించారు. భవిత కేంద్రంలో ఖాళీస్థలంలో పార్కుకూడా ఉండేవిధంగా చూడాలని తెలిపారు. భవితకేంద్ర ఆవరనలో విద్యార్థుల అవసరం కోసం టైల్స్‌తో కూడిన ర్యాంపు నిర్మించాలని ఆదేశించారు ఈపనులన్నీ త్వరగా పూర్తిచేయాలని తెలిపారు.

వేధింపు కేసు నమోదు

చింతకాని, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పొలిశెట్టి అనితను తాటికొండ భానుప్రసాద్ రెండవ వివాహం చేసుకున్నాడు. అనితను గత కొంతకాలంగా ప్రసాద్ శారీరకంగా, మానసికంగా వేధిస్తుండటంతో అనిత మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

4న పీడీఎస్‌యూ జిల్లా మహాసభలు

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు రమేష్

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): నవంబర్ 4న సత్తుపల్లిలో నిర్వహించే పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘ ఆహ్వాన సంఘం అధ్యక్షుడు భుక్యా రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో నిర్వహించిన ముఖ్యుల సమావేశంలో విద్యారంగంలో రాష్ట్రప్రభుత్వం తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై పోరాడేందుకు, భవిష్యత్తు కార్యక్రమాలపై సభలో నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యార్థులు మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకటేష్, నవీన్, ఈశ్వర్, సాధిక్‌పాషా, ఫారిద్, చెన్నకేశ్వర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌వోసీ అందజేత



చెక్కు అందిస్తున్న యుగంధర్

ఖమ్మంఅర్బన్,అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): తలనొప్పి సమస్యతో బాధపడుతున్న రోగికి వైద్యచికిత్సకు అవసరమైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ చెక్కును రాష్ట్రయువజన నేత తుమ్మల యుగంధర్ బుధవారం అందజేశారు. రఘునాధపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్‌కు చెందిన భూక్యా ఉపేందర్ కొంతకాలంగా తీవ్రతలనొప్పి సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. వైద్యచికిత్స కోసం ఎల్‌ఓసీ అందించాల్సిందిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. దీంతో బాధితుడికి ఎల్ ఓసీని అందించారు.

రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

» సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి

కల్లూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రైతులకు అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. కల్లూరులో మోప్మా ఆధ్వర్యంలో శివాలయ ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు అయిన రెండు ధాన్యం కేంద్రాలను వేర్వేరుగా ఎమ్మెల్యే ప్రారంభించారు. అదే విధంగా టీటీడీ మండపంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ. 49.05 లక్షల విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీమూబారక్ చెక్కులను ఎమ్మెల్యే రాగమయి, సబ్‌కలెక్టర్ అజయ్‌యాదవ్‌లు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ధాన్యం కొనుగోలులో రైతులు ఎలాంటి ఇబ్బందుల పడకుండా అధికారులు తగిన జగ్రత్తలు తీసుకోవాలని కోరారు. దళారుల పాలు కాకుండా రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కేంద్రాలకు తరలించి మద్దతు ధరతో పాటుగా బోనస్ కూడా పొందాలని చెప్పారు. ఇంకాను పేదింటి ఆడపడుచులకు శుభాకార్యాలు జరుపుకునేలా కళ్యాణలక్ష్మి, షాదీమూబార్ అండగా ఉందన్నారు. ధాన్యం కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన తమను సంప్రదిస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. కల్లూరులోని శివాలయంలో ఎమ్మెల్యే రాగమయి చొరవతో ఈ ఏడాది వానకాలం సీజన్‌కు గాను నూతనంగా ధాన్యం కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు సన్న, చిన్నకారు రైతులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బాగం నీజరదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పసుమర్తి చందర్‌రావు, తహసిల్దార్ పి సాంబశివుడు, ఏఓ రూప, నాయకులు తక్కెళ్లపాటి దుర్గాప్రసాద్, తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, మోప్మా డిఎంసి ఎస్ సుజాత, రైతులు బాల నాగేశ్వరరావు, తురాబలి, కుంచాల గురవయ్య, బుర్రి వీరయ్య, కిష్టశెట్టి కొండలరావు, ధాన్యం కేంద్రాల నిర్వహణ కమిటీల మహిళ సభ్యులు రామలక్ష్మి, శివనాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



కల్లూరు శివాలయంలో ధాన్యం కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాగమయి



కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

అన్ని వర్గాలను ఆదరిస్తున్న ప్రభుత్వం

తల్లాడ: అన్నివర్గాలను ప్రభుత్వం ఆదరిస్తుందని ఎమ్మెల్యే రాగమయి అన్నారు. మంగళవారం తల్లాడ రైతువేదికలో 36మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కరుణాకరరెడ్డి, ఎంపీడీవో సురేష్‌బాబు, సొసైటీచైర్మన్లు తూము వీరభద్రరావు, దిరిశాల నరసిహారావు, ఏఎంసీవైస్ చైర్మన్ కాపాసుధాకర్, జక్కంపుడి కిషోర్ పాల్గొన్నారు.

మరమ్మతులు వెంటనే పూర్తిచేయాలి

» డీఈవో, అదనపు కలెక్టర్ శ్రీజ



భవిత కేంద్రంలో పెయింటింగ్‌ను పరిశీలిస్తున్న డీఈవో, అదనపు కలెక్టర్

కొణిజర్ల, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన కొణిజర్లలోని భవిత కేంద్రాన్ని మంగళవారం డీఈవో, అదనపు కలెక్టర్ పి. శ్రీజ పరిశీలించారు. ఈసందర్భంగా భవిత కేంద్రంలో జరుగుతున్న మరమ్మతుల పనుల్లో భాగంగా పెయింటింగ్, ఎలక్ట్రికల్, టాయిలెట్‌వసతులను పరిశీలించారు.భవిత కేంద్రానికి రూ.6.75లక్షల నిధులు మంజూరు కావడంతో ఈ నిధులతో పనులు నాణ్యతగా ఉండాలని స్థానిక అధికారులను ఆదేశించారు. ప్రత్యేకావసరాల విద్యార్థులకు అనుగుణంగా భవిత కేంద్రంలో పెయింటింగ్ ఉండాలని, ఆ విద్యార్థుల కోసం పాతటాయిలెట్‌తో పాటు కొత్తగా టాయిలెట్ నిర్మించాలని సూచించారు. భవిత కేంద్రంలో ఖాళీస్థలంలో పార్కుకూడా ఉండేవిధంగా చూడాలని తెలిపారు. భవితకేంద్ర ఆవరనలో విద్యార్థుల అవసరం కోసం టైల్స్‌తో కూడిన ర్యాంపు నిర్మించాలని ఆదేశించారు ఈపనులన్నీ త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. ఎంఈవో అబ్రహం, కాంప్లెక్స్ హెచ్‌ఎం శాంతకుమారి, పాల్గొన్నారు.

వేధింపుల కేసు నమోదు

చింతకాని, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన పొలిశెట్టి అనితను తాటికొండ భానుప్రసాద్ రెండవ వివాహం చేసుకున్నాడు. అనితను గత కొంతకాలంగా ప్రసాద్ శారీరకంగా, మానసికంగా వేధిస్తుండటంతో అనిత మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ వీరేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

7న విశ్రాంత ఉద్యోగుల చలో హైదరాబాద్



సమావేశంలో మాట్లాడుతున్న కేశవరెడ్డి, ప్రకాశరావు

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): న్యాయమైన సమస్యల సాధన కోసం వచ్చేనెల 7న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావు తెలిపారు. మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. 2024ఏప్రిల్ తర్వాత రిటైర్మెంట్ పొందిన ఉద్యోగులకు బిల్లులు నేటివరకు ప్రభుత్వం విడుదల చేయలేదని, నగదు రహిత వైద్య సదుపాయం అమలుచేస్తూ హెల్త్ కార్డులు వినియోగంలోకి తేవాలని, పెండింగ్‌లోని మెడికల్ బిల్లుల నిధులు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామిశెట్టి సుబ్బారావు, నర్సయ్య, వాణీ, కమలకుమారి, కృష్ణయ్య, బూరుగు దాసు, యోగానందం తదితరులు పాల్గొన్నారు.

నిరంతరాయ విద్యుత్ సరఫరాయే ధ్యేయం

» మధిరలో రూ. 27.76 కోట్లతో భూగర్భ విద్యుత్ కేబుల్ పనులకు శ్రీకారం

» బోనకల్‌లో రూ. 9 కోట్లతో మూడు సబ్ స్టేషన్ల నిర్మాణాలకు శంకుస్థాపన

మధిర/బోనకల్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): బారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడ అంతరాయం లేని విద్యుత్‌ను సరఫరా చేయడమే ధ్యేయంగా పెట్టుకొని పని చేస్తున్నామని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టీ విక్రమార్క తెలిపారు. మధిర, బోనకల్ మండలాల్లో మంగళవారం ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మధిరలో రూ. 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బోనకల్ మండలం చిరునోముల గ్రామంలో రూ.9 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మూడు గ్రామాల సబ్ స్టేషన్లకు ఒకేచోట శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భట్టీ మాట్లాడుతూ.. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నేరవేరాలంటే విద్యుత్‌శాఖ చాల కీలకమైందన్నారు. ప్రతిరంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా ఎంతగానో అవసరమని తెలిపారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తుందన్నారు. మధిర పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను అందించాలన్న లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్‌లైన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందిరా గిరి జలవికాసం కింద సోలార్ పంపుసెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ శ్రీజ, ఎస్‌ఈ శ్రీనివాసచారి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటీ రామకోటేశ్వరరావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పైడిపల్లి కిషోర్ కుమార్, బంధం నాగేశ్వరరావు, గాలి దుర్గారావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, గూడ నర్సయ్యశాస్త్రీ, అనుమోలు వెంకటేష్, ములకారపు రవి, బీపీ నాయక్, నల్లమోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



చిరునోములలో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టీ

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి ఐఎస్‌వో సర్టిఫికెట్ల అందజేత

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్‌కు అత్యంత ప్రతిష్టాత్మకమైన రెండు ఐఎస్‌వో సర్టిఫికెట్లు దక్కడంతో వాటిని డిప్యూటీ సీఎం భట్టీ విక్రమార్క సీఎండీ వరుణ్‌రెడ్డికి అందజేశారు. విద్యుత్ పంపిణీ కార్యకలాపాలు, సబ్‌స్టేషన్ల నిర్వహణ, సబ్ స్టేషన్ల నిర్మాణాల్లో అత్యుత్తమ నాణ్యతను గుర్తిస్తూ ఐఎస్‌వో 9001, 2015 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికెట్లు ప్రదానం చేయడం ఎంతో గర్వకారణంగా పేర్కొన్నారు. అదే విదంగా ఉద్యోగుల భద్రత పై అనునిత్యం తీసుకుంటున్న చర్యలకు గానూ, అలాగే విద్యుత్ సిబ్బంది పల్లె, పట్టణ బాట లాంటి కార్యక్రమాలు, సురక్ష ప్రమాణాలకు గుర్తిస్తూ ఐఎస్‌వో 45001, 2018 ఆక్యుపేషనల్ హెల్త్ మరియు రక్షణ మేనేజ్‌మెంట్ సర్టిఫికేట్లు అందజేస్తారు. ఈ ప్రతిష్టాత్మకమైన సర్టిఫికెట్లు హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థచే జారీ చేయబడ్డాయి.

ఎర్రుపాలెం: మండలంలోని రేమిడిచర్ల గ్రామంలో 33/11కేవీ నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ ఉపకేంద్రానికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేమిడిచర్ల,కొత్తపాలెం, రామాపురం గ్రామాలకు నిరంతరం విద్యుత్ సరఫరాతో పాటు జములాపురం గ్రామ రైతాంగానికి వ్యవసాయానికి ఉపయోగపడేలా రూ.3.14కోట్ల వెచ్చించి నూతన విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణం చేపడుతున్నటుట తెలిపారు. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకరరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు, నాయకుల పూర్ణచంద్రారెడ్డి, బొగ్గు గోవర్ధన్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయికుమార్, విద్యుత్‌శాఖ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ మోహన్‌రావు, సీఈ తిరుమలరావు,,ఎస్‌ఈ శ్రీనివాసాచారి, డీఈ శ్రీనివాసరావు, ఏడీఈ అనురాధ,ఏఈ అనూష పాల్గొన్నారు.

రాయపట్నం సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

మధిర రూరల్: అంతరాయం లేని విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మధిర మండలం మడుపల్లి సమీపంలో రాయపట్నం 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ప్రతి రంగం అభివృద్ధికి నాణ్యమైన విద్యుల్ కీలకమన్నారు. ఇక్కడ సబ్‌స్టేషన్ నిర్మాణంతో ఏటి ఇవతల గ్రామాలన్నింటికి విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. ఈ సందర్భంగా మడుపల్లి గ్రామానికి వచ్చిన భట్టి విక్రమార్కకు స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ట్రాన్స్‌కో ఎస్‌ఈ శ్రీనివాసాచారి, ఏడీఏ అనురాధ, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ బండారు నర్సింహారావు, నాయకులు వాసిరెడ్డి రామనాథం, చావా రామకృష్ణ, శ్రీనివాసరెడ్డి, సూరంశెట్టి కిషోర్, కర్నాటి

ఫ్రీడమ్ పార్కుకు రాయల సుభాష్‌చంద్రబోస్ పేరు పెట్టాలి

మేయర్‌కు మాస్‌లైన్ నాయకుల వినతి

ఖమ్మంకార్పొరేషన్, అక్టోబరు 28(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం సమీపంలోని ఫ్రీడమ్ పార్కుకు రాయల సుబాష్‌చంద్రబోస్ పేరు పెట్టాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు సీహెచ్ శిరోమణి, ప్రతాపనేని శోభ కోరారు. మంగళవారం మేయర్ పునుకొల్లు నీరజను కలిసి వినతిపత్రం అందించారు. రాయల సుభాష్‌చంద్రబోస్ పేరు పెట్టటం ద్వారా పోరాటాల వీరులకు గౌరవం, గుర్తింపు కలుగుతుందన్నారు. డివిజన్ కార్యదర్శి ర్యూస్ని, కే శ్రీనివాస్, కంకణాల శ్రీనివాస్, లక్ష్మీబాయ్ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి కల నెరవేరుతోంది

ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



కామేపల్లి, అక్టోబరు28(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లతో పేదింటికల నేరవేరుతుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం పొన్నెకల్‌లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పరిశీలించారు. అనంతరం బర్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. రైతువేదికలో ఐసీడీఎస్ కామేపల్లి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవంలో భాగంగా ఏర్పాటు చేసిన వంటకాలను పరిశీలించి రుచి చూశారు. గోపాల్‌రెడ్డి, మేకల మల్లిబాబు, ధనియాకుల హన్మంతరావు నాయకులు నల్లమోతు లక్ష్మయ్య, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, మద్దిన్ని రమేష్, బొడ్డు లక్ష్మినారాయణ, దొడ్డ వేణు, చల్లా మల్లయ్యఎంపీడీఓ రవీందర్, సీడీపీఓ దయామణి, సూపర్‌వైజర్లు లలితమ్మ, లక్ష్మి, క్రిష్ణకుమారి పాల్గొన్నారు.

అప్రమతతోనే ప్రమాదాల నివారణ సాధ్యం: డీఎం

» ఆర్టీసీ డిపోలో అగ్నిప్రమాదాలపై అవగాహన



సిలిండర్ నుంచి వస్తున్న మంటలను ఆర్పుతున్న డీఎం

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదాల సమయంలో గాభరా పడకుండా అప్రమత్తత, చాకచక్యంతోనే నివారణ సాధ్యమవుతుందని ఆర్టీసీ డీఎం ఊటుకూరి సునీత, ఫైర్ ఆఫీసర్ వై. వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజీ సిబ్బందికి అగ్నిప్రమాదాలను అరికట్టేందుకు, నివారణ పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సత్తుపల్లి అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. గ్యాస్ లీకైన సమయంలో ప్రమాదాల్లో గాయపడిన వారికి ప్రథమ చికిత్స, ముఖ్యంగా ఇళ్లలో వంట గదిలో గ్యాస్ లీకేజీ అయినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను అదుపులోకి తీసుకొచ్చే పరికరాలు, ఏ సమయంలో ఎలాంటి పరికరాలు ఉపయోగించాలన్న అంశాలపై డెమో అవగాహన కల్పించారు.

ఉద్యోగధర్మాన్ని పాటించండి.. డీఎం సునీత

డిపో పరిధిలో అత్యధిక ఈపీకే తెచ్చిన కండక్టర్లు, కేఎంపీఎల్ సాధించిన డ్రైవర్లకు క్యాష్ అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలతో అభినందించారు. ఎటువంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఉద్యోగధర్మాన్ని పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాలు దరిచేరవని, కుటుంబ సభ్యుల సహకారంతో పాటు అందరూ మనవారేనని బాధ్యతాయుతంతో ఉంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుకు సాగవచ్చునన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పీ.విజయశ్రీ, ఎంఎఫ్ సిలివేరు సాహితీ, ఆర్టీసీ, అగ్నిమాపక శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైరా పాస్టర్స్ అసోసియేషన్ ఎన్నిక



వైరా, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వైరా పాస్టర్స్ అండ్ ఇవాంజ లిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బందుల స్టీవెన్ ప్రేమ్‌సన్, కార్యదర్శిగా సీహెచ్.యెహెజ్కేల్, ఉపాధ్యక్షుడిగా టి.శాంసన్, కోశాధికారిగా టి.ఇశ్రాయేల్, కార్యదర్శిగా జి.శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రైతుల నుంచి ఫిర్యాదులు రావొద్దు: ఎమ్మెల్యే



అయ్యగారిపేటలో అధికారులకు సూచనలిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తామని, ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఫిర్యాదువస్తే సహించేది లేదని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. మంగళవారం అయ్యగారిపేటలో సత్తుపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. మొంథా తుఫాన్ నేపథ్యంలో అకాలవర్షాలు, వాతావరణ పరిస్థితులను రైతులకు ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారులు తెలియజేయాలని, అదేవిధంగా రైతులు సైతం అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ధాన్యానికి కావాల్సిన సంచులను రైతులకు అందించాలని, కొనుగోలు చేసిన తర్వాత వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ మీద తుఫాన్ ప్రభావం పడకుండా చూడాలని, ఇప్పటికే కేంద్రాలకు చేరిన ధాన్యం తడిసిపోకుండా చూడాలని, మిల్లులకు తరలించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏడీఏ శ్రీనివాసరెడ్డి, ఏఓ శ్రీనివాసరావు, ఇతర అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

» స్వగ్రామంలో కేక్‌కట్ చేసిన తల్లి స్వరాజ్యమ్మ





వేంసూరులో..

కల్లూరు, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని నారాయణపురం గ్రామం మంత్రి పొంగులేటి నివాసంలో మంగళవారం ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తల్లి స్వరాజ్యమ్మ వారి బంధుమిత్రులు, అభిమానులు, గ్రామస్థుల సమక్షంలో కేక్ కట్‌చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరులో జరిగిన ఓ కార్యక్రమాంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి కూడా కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఏఎంసీ చైర్మన్ బాగం నీరజదేవి, కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మాజీ సర్పంచు కనదర్గా, తకెళ్లపాటి దుర్గాప్రసాద్, బాగం ప్రభాకరచౌదరి పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమలు

వేంసూరు: రాష్ట్ర రెవిన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం వేంసూరు మండలం కందుకూరులో ఘనంగా నిర్వహించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ గొర్ర వెంకటప్పారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కాంగ్రెస్ నాయకులు కొప్పుల వెంకటేశ్వరరెడ్డి, తెలగారపు చెన్నారావు, మేడిది ఈశ్వరాచారి, చిల్లపల్లి సత్యనారాయణ, బూరుగు రవి, అడవికట్ల రవి, ఒగ్గు వెంకటేశ్వరరెడ్డి, కొక్కెరగడ్డ భీమయ్య, మిరియాల షాకేష్, షేక్ మౌలాలి పాల్గొన్నారు.

కారేపల్లి: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, బాణోత్ రాంమూర్తి, ఆలోత్ ఈశ్వరిబాయి, అజ్మీర నరేష్, గుగులోత్ శ్రీను, ఎస్‌కె.సైదులు, మల్లెల నాగేశ్వరావు, నర్సింహరావు పాల్గొన్నారు.

ఏన్కూరు: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మంగళవారం ఏన్కూరులో ఘనంగా నిర్వహించారు. ప్రధాన సెంటర్‌లో కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాంనాయక్, మండల నాయకులు మేడా ధర్మారావు, లాలునాయక్, స్వర్ణప్రహ్లాదరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, గిద్దగిరి సత్యనారాయణ, మాలోత్ నరసింహారావు పటాన్ మజీద్‌ఖాన్, గాలిబ్‌సాహెబ్, నన్నేఖాన్, వరశంకర ప్రసాద్ పాల్గొన్నారు.

చింతకాని: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహించారు. నాగిలిగొండ గ్రామంలో చింతకాని సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కన్నెబోయిన సీతారామయ్య, మందడపు శ్రీను, అంబటి శాంతయ్య, వంకాయలపాటి శ్రీను, తన్నీరు చిరంజీవి, అంబటి బాబు, ఆలస్యం శంకర్ పాల్గొన్నారు.

కొణిజర్ల: రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రం కొణిజర్లలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సూరంపల్లి రామారావు కేక్‌కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. వైరా ఆత్మకమిటీ మాజీ చైర్మన్ కోసూరి శ్రీను, సొసైటీవైస్‌చైర్మన్ నెల్లూరి రమేష్, రాయల పుల్లయ్య, పోట్లపల్లి శేషగిరిరావు, మోష, సురేష్, తిరుమల్‌రావు పాల్గొన్నారు.

ముదిగొండ: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ముదిగొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి, మద్దినేని బేబీ స్వర్ణకుమార్ కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అనంత్‌రెడ్డి, వట్టికూటి సైదులు, సంజీవరెడ్డి, నాగార్జున్ రెడ్డి, మాదాల యుగంధర్, కొమ్ము ఉపేందర్, వాకదాని కన్నయ్య, మందడపు శ్రీనివాస్, ఉదయ్ పాల్గొన్నారు.

వైరా జీజేసీ సమస్యలు పరిష్కరించాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న భూక్యా

వైరా, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): వైరాలోని అత్యంత దయనీయంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌కు సీపీఎం డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మంగళవారం ఒక వినతిపత్రం సమర్పించారు. సీపీఎం బృందం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి అక్కడి సమస్యల గురించి సేకరించిన వివరాలను డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రంలో వివరించారు. ఈ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ సీపీఎం నాయకులకు హామీ ఇచ్చారు. నాయకులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, తూము సుధాకర్, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు పాల్గొన్నారు.

4న పీడీఎస్‌యూ జిల్లా 23వ మహాసభలు



మాట్లాడుతున్న డాక్టర్ భుక్యా రమేష్

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి): నవంబర్ 4న సత్తుపల్లిలో నిర్వహించే పీడీఎస్‌యూ ఖమ్మం జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘ ఆహ్వాన సంఘం అధ్యక్షుడు డాక్టర్ భుక్యా రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక నీలం రామచంద్రయ్య భవనంలో నిర్వహించిన ముఖ్యుల సమావేశంలో విద్యారంగంలో రాష్ట్రప్రభుత్వం తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై పోరాడేందుకు, భవిష్యత్తు కార్యక్రమాలపై సభలో నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యార్థులు మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వెంకటేష్, నవీన్, ఈశ్వర్, సాధిక్‌పాషా, ఫారిద్, చెన్నకేశ్వర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.